@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TGBIL/25/A0512
AP EDITION
మన వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
విజయవాడ
శనివారం 22 ఆగస్టు 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

# ఏపీ మున్సిపాలిటీల సమూల ప్రక్షాళన



- రూ.40 వేల కోట్లతో బృహత్తర ప్రణాళిక
- 123 పట్టణ స్థానిక సంస్థల్లో రూ.40,743 కోట్లతో భారీ ప్రాజెక్టులు
- రోడ్లు, డ్రైనేజీల కోసం రూ.7,469 కోట్లకు పరిపాలనా అనుమతులు
- పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంతో పనులు

**అమరావతి**

రాష్ట్రంలోని మున్సిపాలిటీల రూపురేఖలు సమూలంగా మార్చేందుకు ప్రభుత్వం బృహత్తర ప్రణాళికలు సిద్ధం చేసింది. స్వర్ణాంధ్ర-2047కు అనుగుణంగా 123 పట్టణ స్థానిక సంస్థల్లో ఏకంగా రూ.40,743 కోట్ల అంచనాతో భారీ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద రోడ్లు, డ్రైనేజీలు, పార్కులు, సెంట్రల్ మీడియన్లు, వీధిదీపాల ఏర్పాటు కోసం రూ.7,469.46 కోట్లకు పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తూ పురపాలక శాఖ తాజాగా - మిగతా3లో



## జంతర్ మంతర్ వద్ద ఉద్రిక్తత

- కుల ఆధారిత రిజర్వేషన్లకు వ్యతిరేకంగా భారీ నిరసనలు
- రంగంలోకి పోలీసులు, కేంద్ర బలగాలు!
- దిల్లీ జంతర్ మంతర్ వద్ద పోటెత్తిన ఆందోళనకారులు
- కుల ప్రాతిపదికన రిజర్వేషన్లకు వ్యతిరేకంగా నిరసనలు
- ముందస్తు చర్యగా పోలీసు, పారమిలిటరీ దళాల భారీ మోహరింపు



## ఉనికి కోసమే జగన్ ఆరాటం !

- గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రతి పంచాయతీ, వార్డులో తప్పనిసరిగా నామినేషన్లు వేసి తీరాలని ఆయన పార్టీ శ్రేణులను ఆదేశిస్తున్న తీరు.. పార్టీ బలమైన స్థితిలో ఉండి ఇచ్చే పిలుపులా కాకుండా, కనీస రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి పడుతున్న తాపత్రయంలా కనిపిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు.
- ఒకవేళ స్థానిక ఎన్నికల బరిలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు నిలబడకపోతే, క్షేత్రస్థాయిలో కేడర్ పూర్తిగా నిర్లిప్తతలోకి జారిపోయిందన్న స్పష్టమైన సంకేతం ప్రజల్లోకి వెళ్తుంది.
- అసెంబ్లీలో 11 సీట్లకు పరిమితమైన తర్వాత, పార్టీ ఇంకా సజీవంగానే ఉందని నిరూపించుకోవడానికి చేపట్టే పర్యటనలు, రోడ్‌షోలు, భవిష్యత్ రాజకీయ వ్యూహాలు అన్నీ ఒక్కసారిగా తేలిపోతాయి

**విజయవాడ**

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాలు ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిలో ఆందోళనను రేకెత్తిస్తున్నాయి. తాడేపల్లి ప్యాలెస్‌లో నిర్వహిస్తున్న వరుస నియోజకవర్గాల సమీక్షా సమావేశాల్లో కేడర్‌నుద్దేశించి ఆయన చేస్తున్న ప్రసంగాలు - మిగతా3లో



## దేశంలో పెరుగుతున్న స్వైన్ ఫ్లూ..

- కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా సమీక్ష
- జాతీయ స్థాయి సన్నద్ధత, నివారణ చర్యలపై నడ్డా సమీక్ష
- నిరంతర నిఘా, వ్యాధి వ్యాప్తి నిరోధక చర్యలను సమీక్షించిన నడ్డా
- వ్యాధి లక్షణాలున్నవారిని ముందస్తుగా గుర్తించడం కీలకమన్న కేంద్ర మంత్రి

## యువ పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు

- అంతరిక్ష రంగంలో ప్రతిభకు, పెట్టుబడులకు భారత్‌ను ప్రపంచ కేంద్రంగా మార్చాలి
- దేశ అంతరిక్ష రంగం గురించి కీలక వ్యాఖ్యలు చేసిన నరేంద్ర మోదీ
- వివిధ రంగాలలో అంతరిక్ష సాంకేతికతల విస్తృత అనువర్తనాలను అన్వేషించాలని స్టార్టప్‌లను కోరిన ప్రధాని
- కొన్ని దేశాలు అంతరిక్ష రంగంలో పెట్టుబడులు పెట్టట్లేదు : మోదీ



## ఈ నెల 29 నుంచి సీడ్ యాక్సెస్ రహదారి మూడో దశ పనులు

- మంత్రి నారాయణ
- ఈ ఆలయం నుంచి రైతులు ప్రారంభించిన పాదయాత్ర విజయవంతంగా జరిగింది
- రాజధాని నిర్మాణంలో భాగంగా ప్రస్తుతం ఇన్నర్ రింగ్ రోడ్డు, రైల్వే లైన్ నిర్మాణంపై దృష్టి సారించాం
- ఆ తర్వాత విమానాశ్రయం నిర్మాణంపై నిర్ణయం తీసుకుంటాం




**అమరావతి**

రాజధానిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన సీడ్ యాక్సెస్ రహదారి మూడో దశ పనులను ఈనెల 29 నుంచి ప్రారంభిస్తామని మంత్రి నారాయణ చెప్పారు. గుంటూరు జిల్లా తుళ్లూరులోని శ్రీరామలింగేశ్వర స్వామి, శ్రీబాలకోటేశ్వర స్వామి ఆలయ పునఃప్రతిష్ఠ మహోత్సవంలో మంత్రి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ... ఈ ఆలయం నుంచి రైతులు ప్రారంభించిన పాదయాత్ర - మిగతా3లో



## పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ వద్ద రాహుల్ గాంధీ మెరుపు ధర్నా

- వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్
- ఈ నెల 17న మెయిల్ ద్వారా ఫిర్యాదు చేసినా కనీసం పట్టించుకోలేదన్న రాహుల్
- ఎఫ్ఐఆర్ నమోదు చేసే వరకు తాను ఇక్కడి నుంచి కదిలేది లేదని వెల్లడి

## ఎంపీ అవినాష్‌రెడ్డి నివాసంలో ఈడీ సోదాలు

- రూ.24 లక్షల నగదు సీజ్
- వివేక హత్యకు ముందు చేతులు మారిన రూ.40 కోట్లు
- గంగిరెడ్డి ద్వారా రూ.5 కోట్లు ఇచ్చేలా ఒప్పందం జరిగిందన్న దస్తగిరి
- సునీల్ యాదవ్ నుంచి రూ.కోటి అందినట్లు విచారణలో వెల్లడి




**అమరావతి**

వివేకా హత్య కేసులో ఆర్థిక లావాదేవీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దృష్టి పెట్టింది. నిందితుల ఇళ్లలో ఏకకాలంలో ఏడు చోట్ల సోదాలు నిర్వహించింది. ఎంపీ అవినాశ్‌రెడ్డి నివాసాల్లో లెక్కల్లో చూపని 24 లక్షల రూపాయలు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నగదుతో పాటు రెండు లాకర్ల తాళాలు, కీలక దస్త్రాలను తీసుకెళ్లారు. ఏకకాలంలో సోదాలు: వివేకానందరెడ్డి హత్య కేసులో అప్రూవర్ దస్తగిరి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఈడీ రంగంలోకి దిగింది. హత్యకు ముందు రూ. 40 కోట్లు చేతులు మారినట్లు సీబీఐ విచారణలో తేలింది. గంగిరెడ్డి ద్వారా తనకు రూ. 5 కోట్లు ఇచ్చేలా ఒప్పందం జరిగిందని దస్తగిరి చెప్పినట్లు తెలిసింది. సునీల్ యాదవ్ నుంచి అందిన కోటి రూపాయల్లో, 75 లక్షలు తన మిత్రుడు సయ్యద్ మున్నా వద్ద ఉంచినట్లు సీబీఐ విచారణలో అంగీకరించారు. సయ్యద్ మున్నా లాకర్ల నుంచి సీబీఐ అధికారులు రూ. 46.7 లక్షల నగదు, లెక్కల్లో లేని ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. - మిగతా3లో

# యువ పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు

అంతరిక్ష రంగంలో ప్రపంచ ప్రతిభకు, కంపెనీలకు, పెట్టుబడులకు భారత్ ఒక ఆకర్షణ కేంద్రంగా మారగలదని ప్రధాని నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. వివిధ రంగాలలో అంతరిక్ష సాంకేతికతల విస్తృత అనువర్తనాలను అన్వేషించాలని స్పేస్ స్టార్టప్‌లను కోరారు. అంతరిక్ష రంగంలో ప్రతిభకు, పెట్టుబడులకు దేశాన్ని ప్రపంచ కేంద్రంగా మార్చాలని అన్నారు. శుక్రవారం నాడు సేవా తీర్థ్ (పీఎం కార్యాలయం)లో 20 స్పేస్ స్టార్టప్‌ల సీఈఓలు, వ్యవస్థాపకులతో నరేంద్ర మోదీ సమావేశమయ్యారు. ఈ మేరకు భారత అంతరిక్ష రంగం గురించి మోదీ వ్యాఖ్యానించారు. యువ అంతరిక్ష పారిశ్రామికవేత్తలకు తమ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. వ్యవసాయం, పశు సంపద నిర్వహణ, పాడి, పర్యావరణం, ప్రజల దైనందిన జీవితాలను ప్రభావితం చేసే ఇతర రంగాలలో అంతరిక్ష సాంకేతికతను ఎలా ఉపయోగించవచ్చో అన్వేషించాలని స్పేస్ స్టార్టప్‌ల సీఈఓలు, వ్యవస్థాపకులను కోరారు. స్పేస్ స్టార్టప్‌ల వంటి కొత్త, సవాల్‌తో కూడిన రంగంలోకి ప్రవేశించి రిస్క్‌లు తీసుకున్నందుకు వారిని ప్రశంసించారు. సాంకేతిక పరిజ్ఞానాల వినియోగాన్ని విస్తరించడానికి అంతరిక్ష సంస్థలు, ఇతర రంగాల సంస్థల మధ్య మరింత సహకారం ఉండాలని పిలుపునిచ్చారు. "ప్రపంచం అంతరిక్షం గురించి ఆలోచించినప్పుడు భారత్ వైపు చూసే ఒక ఎకో సిస్టమ్‌ను సృష్టించాలి. ప్రపంచవ్యాప్త ప్రతిభను, కంపెనీలను, పెట్టుబడులను ఆకర్షించడానికి దేశ అంతరిక్ష రంగం ఒక అయస్కాంతంలా పనిచేయగలదు. అంతరిక్ష రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యం కల్పించడం పట్ల ప్రభుత్వానికి దార్శనికత ఉంది. ఒక కొత్త రంగాన్ని ముందుండి నడిపించినందుకు స్పేస్ స్టార్టప్‌ల సీఈఓలు, ఫౌండర్స్‌కు అభినందనలు. అనేక దేశాలు అంతరిక్ష రంగంలో పెట్టుబడులు పెట్టలేకపోతున్నాయి. కొన్ని దేశాలు ఇన్వెస్ట్ చేయడానికి ఇష్టపడటం లేదు. ఇది ప్రపంచ అంతరిక్ష రంగంలో భారతదేశానికి తన స్థానాన్ని బలోపేతం చేసుకునేందుకు ఒక అవకాశాన్ని కల్పిస్తోంది. చిన్న వయసు నుంచే పిల్లలలో అంతరిక్షం పట్ల జిజ్ఞాస, ఆసక్తిని



పెంపొందించడానికి అంతరిక్ష సంస్థలు, అటల్ టింకరింగ్ ల్యాబ్స్ మధ్య మరింత సన్నిహిత సహకారం ఉండాలి. "
భారత అంతరిక్ష రంగ యువ కెరటాలను కలవడం అద్భుతంగా ఉందన్నారు మోదీ. "ఒక కొత్త, సవాల్‌తో కూడిన రంగంలోకి ప్రవేశించి అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించిన యువ పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు వీరు. వారు రిస్కులు తీసుకున్నారు, సంస్కరణల ప్రక్రియను విశ్వసించారు. తమ ప్రయత్నాలలో నిలకడగా ఉన్నారు. దీని కారణంగా గత కొన్నేళ్లుగా అంతరిక్ష రంగంలో భారత్ ఎంతో సాధించింది. స్టార్టప్‌లు తమ పనిపై విశ్లేషణాత్మక ప్రజెంటేషన్లు ఇచ్చాయి. భవిష్యత్ కోసం దేశ సామర్థ్యాలను నిర్మించే క్రమంలో భారత ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుందని స్పేస్ స్టార్టప్‌లకు హామీ ఇచ్చాను. అంతరిక్ష రంగంలో భారత్ ప్రపంచానికి ఒక బలమైన, వినూత్నమైన, వాణిజ్యపరంగా లాభదాయకమైన నమూనాను అందించగలదు" అని స్పేస్ స్టార్టప్‌ల సీఈఓలు, వ్యవస్థాపకులతో దిగిన ఫొటోను మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

**సీఈఓలు, ఫౌండర్స్ ఏమన్నారంటే?**

భారత ప్రైవేట్ అంతరిక్ష పరిశ్రమ వేగంగా సాధిస్తున్న ప్రగతిని స్పేస్ స్టార్టప్‌ల సీఈఓలు, వ్యవస్థాపకులు మోదీ వద్ద ప్రముఖంగా ప్రస్తావించారు. దేశ అంతరిక్ష రంగం అభివృద్ధి చేసిన సాంకేతికతలను స్వీకరించడానికి, వినియోగించుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న కంపెనీలు ఆసక్తి కనబరుస్తున్నాయని వారు అభిప్రాయపడ్డారు. అంతరిక్ష రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యానికి అవకాశం కల్పించడం ఈ పరిశ్రమకు కొత్త అవకాశాలను సృష్టించిందని పేర్కొన్నారు. ప్రైవేట్ అంతరిక్ష పరిశ్రమకు ప్రభుత్వం నుంచి లభించిన మద్దతుకు కృతజ్ఞతలు తెలియజేశారు.
స్కైరూట్ ఏరోస్పేస్, అగ్నికుల్ కాస్మోస్, పిక్సెల్, ధ్రువ స్పేస్, గెలాక్స్ఐ, పియర్‌సైట్, బెల్లాట్రిక్స్ ఏరోస్పేస్, దిగంతర, సాట్‌స్యూర్, సుహోరా టెక్నాలజీస్, మనస్తు స్పేస్, ఆస్ట్రోబేస్, టేక్‌మీ2స్పేస్, వ్యోమిక్, కాస్మోసర్వ్ స్పేస్, ఆర్బిట్‌ఎయిడ్ ఏరోస్పేస్, స్కైసర్వ్, సెరెండిపిటీ స్పేస్, వాసర్ ల్యాబ్స్, మిస్ట్‌ఈఓ సంస్థల సీఈఓలు, వ్యవస్థాపకులు ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. వారితో దేశ అంతరిక్ష రంగం గురించి మోదీ సంభాషించారు.

# జంతర్ మంతర్ వద్ద ఉద్రిక్తత

దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మరోసారి తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రస్తుత కుల ఆధారిత రిజర్వేషన్ల విధానానికి వ్యతిరేకంగా పెద్ద సంఖ్యలో ప్రజలు, యువకులు జంతర్ మంతర్ వద్దకు చేరుకొని నిరసనలు తెలిపారు. రిజర్వేషన్ వ్యవస్థను సమీక్షించాలని, రిజర్వేషన్లలో సంస్కరణలు తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ ఆందోళన కార్యక్రమానికి ఎలాంటి ముందస్తు అనుమతులు లేవని పోలీసులు స్పష్టం చేసినప్పటికీ, పెద్ద ఎత్తున నిరసనకారులు భారీగా తరలివచ్చారు. దీంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా, శాంతి భద్రతల్ని కాపాడేందుకు ఢిల్లీ పోలీసులు, కేంద్ర పారామిలిటరీ బలగాలు నిరసన ప్రాంతానికి చేరుకొని భద్రతను పర్యవేక్షించాయి. ఈ నిరసన కార్యక్రమానికి అనుమతి నిరాకరిస్తూ ఢిల్లీ పోలీసులు గురువారమే ప్రకటన విడుదల చేశారు. అయినప్పటికీ శుక్రవారం ఉదయం నుంచే చిన్న చిన్న గుంపులుగా ప్రజలు జంతర్ మంతర్ వద్దకు చేరుకోవడం ప్రారంభించారు. ఈ క్రమంలోనే పరిస్థితి చేయిదాటిపోకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్త చర్యగా పోలీసులు జంతర్ మంతర్ వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో విస్తృత ప్రచారం జరగడం వల్లే నిరసనకారులు పెద్ద ఎత్తున తరలి వచ్చినట్లు తెలుస్తోంది. దాదాపు 5.6 మిలియన్ల ఫాలోవర్లు ఉన్న ఒక సంస్థకు చెందిన అధికారిక పేజీ ఇన్‌స్టాగ్రామ్‌లో గురువారం రోజు ఒక పోస్టర్‌ను పంచుకుంది. ఆగస్ట్ 21న మధ్యాహ్నం 2 గంటలకు జంతర్ మంతర్ వద్ద జరిగే శాంతియుత నిరసనలో పాల్గొనాలని ప్రజలకు పిలుపునిచ్చింది. 'రిజర్వేషన్ హటావో ఆందోళన్' (=వంవతీజుఖ్అశీఅ ఝుఖ్శీ చాఅసశీశ్రీఖుఅ) అనే ఇన్‌స్టాగ్రామ్ పేజీ ద్వారా ఈ నిరసనకు పిలుపునిచ్చినట్లు తెలిసింది. ఈ పోస్ట్ బాగా వైరల్ కావడంతో ఉదయం నుంచే జనం గుంపులు గుంపులుగా జంతర్ మంతర్ దగ్గరికి రావడం ప్రారంభించారు. ఇటీవల 'కాక్రోచ్ జనతా పార్టీ' నిరసన విధానాల్ని అనుసరిస్తూనే ఈ వేదిక కూడా వేగంగా ప్రసిద్ధి చెందింది. ఈ పేజీ ద్వారానే రిజర్వేషన్ వ్యవస్థకు వ్యతిరేకంగా నిరసనలకు పిలుపునివ్వడంతో, పోలీసులు అప్రమత్తమై జంతర్ మంతర్ వద్ద భద్రతను



పటిష్టం చేశారు.

**సోషల్ మీడియా ప్రచారంపై పోలీసుల తీవ్ర హెచ్చరికలు**

ఆగస్ట్ 21న జంతర్ మంతర్ వద్ద రిజర్వేషన్ల సంస్కరణలపై నిరసన తెలిపేందుకు అనుమతి లభించిందంటూ సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతున్న వార్తలు, వీడియోలు అబద్ధమని, తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని ఢిల్లీ పోలీసులు స్పష్టం చేశారు. ఢిల్లీ జిల్లా పరిధిలో భారతీయ నాగరిక్ సురక్ష సంహితలోని (దీచీూా) సెక్షన్ 163 (గతంలో సెక్షన్ 144 జతీూజ) ప్రకారం నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నాయని పోలీసులు వెల్లడించారు. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం, నిరసన ర్యాలీలు, ఊరేగింపులు, ప్రదర్శనలు నిర్వహించడాన్ని పూర్తిగా నిషేధించారు. ఇదే సమయంలో ఫేక్ న్యూస్‌ను, తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియాలో షేర్ చేయడం, ప్రచారం చేయడం లేదా నమ్మడం చేయొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఫేక్ న్యూస్ సృష్టించే వారిపై లేదా దాన్ని వ్యాప్తి చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**నిరసనలకు కేంద్రంగా జంతర్ మంతర్!**

ఢిల్లీ జంతర్ మంతర్ ఇటీవల ఎక్కువగా వార్తల్లో నిలిచింది. నీట్- యూజీ పేపర్ లీకేజీ ఆరోపణలు, అవకతవకలకు బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో కాక్రోచ్ జనతా పార్టీ (జబీూ) ఇక్కడే నిరసనల్ని ప్రారంభించింది. విద్యార్థుల పోరాటానికి లద్దాఖ్‌కు చెందిన ఇంజినీర్, పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్ చుక్ జంతర్ మంతర్ వద్ద జూన్ 28న ఆమరణ నిరాహార దీక్ష కూడా చేపట్టారు. అక్కడి నుంచే జులై 20న చేపట్టిన పార్లమెంట్ మార్చ్ ఉద్రిక్తతలకు దారితీసింది. ప్రభుత్వం ఆ తర్వాత లిఖితపూర్వక హామీలివ్వడంతో జులై 23న వాంగ్‌చుక్ దీక్ష విరమించారు. తర్వాత జులై 25న ధర్మంద్ర ప్రధాన్ కూడా రాజీనామా చేశారు. ఆ తర్వాతే జంతర్ మంతర్ వద్ద చాలా రోజుల తర్వాత జనసందోహం తగ్గింది. మళ్లీ ఇప్పుడు అక్కడికి భారీగా ప్రజలు తరలిరావడంతో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి.

# సిద్ధాంతాల ఆధారంగానే పదవులు

**న్యూఢిల్లీ :** భారత రాజకీయాల్లో వారసత్వం, కుటుంబ నేపథ్యం అనేది నాయకత్వ అర్హతగా మారిన తరుణంలో, భారతీయ జనతా పార్టీ మాత్రం కింది స్థాయి కార్యకర్త నుంచి అగ్ర నాయకుడిగా ఎదిగే సిద్ధాంతానికే మొగ్గు చూపుతోంది. ఇటీవల ప్రకటించిన పార్టీ కొత్త జాతీయ కార్యవర్గంలో సైతం ఈ తరహా క్యాడర్-బేస్డ్ లీడర్‌షిప్‌కే అధిష్ఠానం పెద్దపీట వేసింది. కేవలం ఒక పొలిటికల్ ప్యాషన్ , క్రమశిక్షణ, భావజాలం పట్ల అంకితభావంతో పనిచేసే సాధారణ కార్యకర్తకు కూడా నంబర్-1 స్థానాన్ని అధిష్టించే అవకాశం కల్పించడమే తమ శ్రేణుల బలం అని బీజేపీ మరోసారి రుజువు చేసింది. ఈ గ్రాస్‌రూట్ మోడల్ కు స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీనే అతిపెద్ద ఉదాహరణ. గుజరాత్‌లో ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌గా, సాదాసీదా కార్యకర్తగా ప్రయాణం ప్రారంభించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా ఎదిగిన విధానం బీజేపీ సిద్ధాంతానికి నిలువెత్తు సాక్ష్యం. తాజాగా పార్టీ అత్యున్నత అధ్యక్ష బాధ్యతలను చేపట్టిన నితిన్ నబీన్ ప్రయాణం కూడా ఇందుకు భిన్నమైనది కాదు. యువజన మోర్చా స్థాయి నుంచి సుదీర్ఘకాలం పాటు క్షేత్రస్థాయిలో చెమటోడ్చి, కష్టపడి పనిచేసిన నైపుణ్యాన్ని గుర్తించే పార్టీ జాతీయ నాయకత్వ పగ్గాలను ఆయనకు అప్పగించింది. కొత్త జాతీయ కార్యవర్గంలో ఉపాధ్యక్షుడిగా ఎంపికైన రామ్ మాధవ్ , ఆల్ సెల్స్ కో కన్వీనర్‌గా స్థానం పొందిన విష్ణువర్ధన్ రెడ్డి వంటి నేతల ప్రయాణం ఆర్ఎస్ఎస్, ఏబీవీపీల పునాదుల మీదే సాగింది. రామ్ మాధవ్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ లో క్షేత్రస్థాయి స్వయంసేవక్‌గా పొలిటికల్ డిప్లొమసీని, సిద్ధాంత పటిష్టతను నేర్చుకుని బీజేపీ జాతీయ రాజకీయాల్లో అత్యంత కీలకంగా మారారు. అలాగే ఏపీకి చెందిన విష్ణువర్ధన్ రెడ్డి విద్యార్థి విభాగమైన ఏబీవీపీ ద్వారా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, ఎన్నో పోరాటాలు చేసి ఈ స్థాయికి చేరుకున్నారు. ఇవి కేవలం ఉద్యోగ బాధ్యతలు కావు, సిద్ధాంతం పట్ల ఉండే 'ప్యాషన్'.అధికార మార్పిడి , పదవుల పంపకంలో వారసత్వ రాజకీయాల ను పూర్తిగా పక్కనపెట్టడం బీజేపీకి సంస్థాగతంగా కొన్ని ప్రధాన ప్రయోజనాలను తెచ్చిపెడుతోంది. ఏ మూలన ఉన్న సాధారణ శ్రేణి నేతలకైనా, నేను కూడా రేపు జాతీయ స్థాయి నేతను కాగలను అనే ఆశ, ఉత్సాహం నిరంతరం పని చేసేలా ప్రేరేపిస్తాయి. పక్షపాతం లేకుండా పనితీరు, ఫలితాలే ప్రాతిపదికగా ప్రమోషన్లు ఇవ్వడం వల్ల పార్టీ నడిపించే వ్యూహకర్తలకు క్షేత్రస్థాయి సమర్థత దక్కుతుంది. ప్రత్యర్థి పార్టీలలో నడుస్తున్న కుటుంబ పాలన ను నిలదీసే నైతిక బలం ఒక్క బీజేపీకే సాధ్యమవుతుంది. ఈ గ్రాస్‌రూట్ నాయకత్వ నమూనాలో కొన్ని అంతర్గత సవాళ్లు కూడా లేకపోలేదు. క్షేత్రస్థాయి నుంచి కష్టపడి వచ్చిన నేతలకు సిద్ధాంతపరమైన నిబద్ధత ఉన్నప్పటికీ, ఎన్నికల సమయంలో విభిన్న సామాజిక సమీకరణాలను, గ్లామరస్ పాపులిజమ్‌ను తట్టుకుని ఓట్లుగా మలచడం ఒక్కోసారి క్లిష్టంగా మారుతుంది. అంతేకాకుండా ఇతర పార్టీల నుంచి వచ్చే మాస్ లీడర్లకు, కింది స్థాయి నుంచి ఎదిగిన ఆరెస్సెస్ బ్యాక్ గ్రౌండ్ ఉన్న 'ఆర్గనైజేషనల్' నేతలకు మధ్య సమన్వయం కుదర్చడం జాతీయ నాయకత్వానికి పెద్ద సవాలుగా మారుతుంటుంది.

## దేశంలో పెరుగుతున్న స్వైన్ ఫ్లూ..



దేశంలో స్వైన్ ఫ్లూ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో, జాతీయ స్థాయి సన్నద్ధత, నివారణ చర్యలపై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా నిరంతర నిఘా, వ్యాధి వ్యాప్తి నిరోధక చర్యలు పటిష్ఠంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఢిల్లీతో పాటు ఇతర ప్రధాన ప్రాంతాల్లోని ఆసుపత్రులలో బెడ్ల లభ్యత, ఐసోలేషన్ వార్డుల ఏర్పాటుతో పాటు అవసరమైన మందులు, టీకాల లభ్యతపై మంత్రి సమగ్రంగా సమీక్షించారు. నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్, హెల్త్ సెక్రటరీలతో కూడిన బృందానికి నిరంతరం కేసులను పర్యవేక్షించాలని సూచించారు. ముఖ్యంగా వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే ముందస్తుగా గుర్తించడం, బాధితులకు సకాలంలో చికిత్స అందించడం.. ప్రజల్లో పరిశుభ్రత, అవగాహన పెంపొందించడం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాలు, మారుమూల జిల్లాల్లో కూడా అవసరమైన ఫ్లూ నిరోధక మందుల కొరత లేకుండా చూడాలని అన్ని రాష్ట్రాల ఆరోగ్య శాఖలను కోరారు.

## పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ వద్ద రాహుల్ గాంధీ మెరుపు ధర్నా



ఢిల్లీలోని పార్లమెంట్ పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ప్రయోగించిన ఘటనపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత విద్యార్థి సాహిల్ లోచబ్‌తో కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన ఆయన, విద్యార్థి ఇచ్చిన ఫిర్యాదుపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసే వరకు అక్కడి నుంచి కదిలేది లేదంటూ పోలీస్ స్టేషన్ వద్దే బైఠాయించారు. రాహుల్ గాంధీ నిరసనకు దిగడంతో అప్రమత్తమైన పోలీసులు పార్లమెంట్ పోలీస్ స్టేషన్ వెలుపల భారీగా బలగాలను మోహరించారు. పరిస్థితి అదుపు తప్పకుండా ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బందిని కూడా రంగంలోకి దించారు. గత నెల జులై 20న జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు శాంతియుతంగా నిరసన చేపట్టిన సమయంలో పోలీసులు పెల్లెట్ గన్స్‌తో కాల్పులు జరిపారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ ఘటనలో సాహిల్?కు పెల్లెట్లు తగలడంతో తీవ్ర గాయాలయ్యాయని, ఒక కంటి చూపు ప్రమాదంలో పడిందని రాహుల్ పేర్కొన్నారు. గాయపడిన సాహిల్‌కు ఢిల్లీలోని ఎయిమ్స్ ట్రామా సెంటర్‌లో శస్త్రచికిత్స జరిగినట్లు తెలిపారు. దాంతో సాహిల్ లోచబ్ ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదును తీసుకుని రాహుల్ గాంధీ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. ఫిర్యాదుపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఢిల్లీ స్థానిక డీసీపీతో కూడా ఆయన చర్చలు జరిపారు. అయినప్పటికీ కేసు నమోదు కాకపోవడంతో పోలీస్ స్టేషన్ వద్దే నిరసనకు దిగారు.
"జులై 20న, జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న సాహిల్‌పై పోలీసులు పెల్లెట్ గన్‌తో దాడి చేశారు. పెల్లెట్ల వల్ల తీవ్రంగా గాయపడిన సాహిల్ ఒక కంటి చూపు ఇప్పుడు ప్రమాదంలో ఉంది. శాంతియుత నిరసనపై ఇటువంటి క్రూరత్వం చట్టవిరుద్ధం మాత్రమే కాదు. ఇది ఒక తీవ్రమైన నేరం. ఈ దురాగతానికి హోం మంత్రి అమిత్ షా విద్యార్థులకు ఎలాంటి వివరణ ఇవ్వలేదు. ప్రధానమంత్రి కూడా వారికి క్షమాపణ చెప్పలేదు." అలాగే ఇప్పుడు, సాహిల్ న్యాయం కోసం ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలనుకుంటే, దానికి కూడా అనుమతించడం లేదని రాహుల్? అన్నారు. ఈ విధంగా రాజ్యాంగాన్ని, రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. "అమిత్ షా, మీరు న్యాయానికి ఎందుకంత భయపడుతున్నారు ఈ భయం మీరు మీ నేరాన్ని అంగీకరిస్తున్నారని చూపిస్తోంది" అని కాంగ్రెస్ నాయకుడు అన్నారు. సాహిల్?కు, అతడి లాంటి ప్రతి విద్యార్థి బాధితుడికి న్యాయం జరిగేలా చూస్తానని ఆయన ఉద్ఘాటించారు.

**కాంగ్రెస్ నేతల మద్దతు**

రాహుల్ గాంధీ పోలీస్ స్టేషన్ వద్ద బైఠాయించిన విషయం తెలియడంతో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు పలువురు సీనియర్ నాయకులు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని రాహుల్‌కు మద్దతు తెలిపారు. పోలీసుల తీరుపై కాంగ్రెస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎఫ్ఐఆర్ నమోదుపై స్పష్టత వచ్చే వరకు తమ నిరసన కొనసాగుతుందని తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సల్మాన్ ఖుర్షీద్ మాట్లాడుతూ, ఎఫ్ఐఆర్ నమోదు అయ్యే వరకు రాహుల్ గాంధీ నిరసనలోనే కూర్చున్నారని, ఆయనకు మద్దతుగా తాము అక్కడికి వచ్చినట్లు చెప్పారు. ఈ పోరాటంలో రాహుల్ విజయం సాధిస్తారన్న నమ్మకం ఆయనకు ఉందన్నారు.

**'మీరు చట్టాన్నీ గౌరవించరా?'**

ఇదిలా ఉండగా, బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ మాట్లాడుతూ, "రాహుల్ గాంధీ అరాచక రాజకీయాలు చేయడం చాలా దురదృష్టకరం. ప్రస్తుతం ఆయన ఎలాంటి అనుమతి, ముందస్తు సమాచారం లేకుండా పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ వద్ద ధర్నాకు కూర్చున్నారు. ఆయన ప్రస్తావిస్తున్న ఘటనపై ఇప్పటికే ఒక ఎఫ్ఐఆర్ నమోదైందని, దానిపై దర్యాప్తు జరుగుతోందని పోలీసులు ఆయనకు తెలియజేశారు. దీనిపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. రాహుల్ గాంధీ, మీరు ఏ చట్టాన్నీ గౌరవించరా? జాతీయ గీతం వందేమాతరంపై కాంగ్రెస్ వైఖరి కారణం గానే ఇప్పుడు ఆ పార్టీ ఇరుక్కుపోయిందని మేము అనుమానిస్తున్నాం, ఆరోపిస్తున్నాం. రాహుల్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ఇప్పుడు చేస్తున్న దానిని మేము ఖండిస్తున్నాం" అని అన్నారు.

**ఆగస్టు 14న ఫిర్యాదు**

కాంగ్రెస్ వర్గాల సమాచారం ప్రకారం, సాహిల్ లోచబ్ ఆగస్టు 14న తన న్యాయవాదులతో కలిసి ఢిల్లీ పోలీసులను ఆశ్రయించారు. పెల్లెట్ గన్ ఘటనపై లిఖితపూర్వక ఫిర్యాదు సమర్పించారు. అయితే పోలీసులు ఐవో నంబర్ లేదా ఫిర్యాదు స్వీకరణకు సంబంధించిన రసీదు ఇవ్వలేదని పార్టీ వర్గాలు ఆరోపించాయి. ఆగస్టు 17న కూడా ఈ విషయంపై ఈమెయిల్, ఫోన్ ద్వారా పోలీసులను సంప్రదించేందుకు ప్రయత్నించినప్పటికీ స్పందన రాలేదని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. దీంతో సాహిల్ రాహుల్ గాంధీ సహాయం కోరినట్లు పేర్కొన్నాయి. అనంతరం బాధితుడితో కలిసి రాహుల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేసినట్లు వెల్లడించాయి.

# ఉనికి' కోసమే జగన్ ఆరాటం !

-మొదటిపేజీ తరువాయి

దీనిని స్పష్టం చేస్తున్నాయి. గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రతి పంచాయతీ, వార్డులో తప్పనిసరిగా నామినేషన్లు వేసి తీరాలని ఆయన పార్టీ శ్రేణులను ఆదేశిస్తున్న తీరు.. పార్టీ బలమైన స్థితిలో ఉండి ఇచ్చే పిలుపులా కాకుండా, కనీస రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి పడుతున్న తాపత్రయంలా కనిపిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు.ఈ ఒత్తిడి వెనుక బలమైన రాజకీయ భయం దాగి ఉంది. ఒకవేళ స్థానిక ఎన్నికల బరిలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు నిలబడకపోతే, క్షేత్రస్థాయిలో కేడర్ పూర్తిగా నిర్లిప్తతలోకి జారిపోయిందన్న స్పష్టమైన సంకేతం ప్రజల్లోకి వెళ్తుంది. అసెంబ్లీలో 11 సీట్లకు పరిమితమైన తర్వాత, పార్టీ ఇంకా సజీవంగానే ఉందని నిరూపించుకోవడానికి చేపట్టే పర్యటనలు, రోడ్‌షోలు, భవిష్యత్ రాజకీయ వ్యూహాలు అన్నీ ఒక్కసారిగా తేలిపోతాయి. ఎన్నికల్లో పోటీ లేకపోవడం వల్ల ప్రత్యర్థి పక్షాలకు ఏకగ్రీవాలు దక్కితే, అది పార్టీ నైతిక స్థైర్యాన్ని పూర్తిగా దెబ్బతీస్తుందనే భయంతోనే ఓడిపోయినా పర్వాలేదు.. బరిలో నిలబడండి అనే నినాదాన్ని ఆయన ముందుకు తెస్తున్నారు.అయితే క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తల మానసిక స్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. ఐదేళ్ల అధికార కాలంలో సంక్షేమ పథకాల బటన్ల పంపిణీకి ఇచ్చిన ప్రాధాన్యత పార్టీకి అండగా నిలిచిన ద్వితీయ శ్రేణి నాయకులకు, సాధారణ కార్యకర్తలకు దక్కలేదనే అసంతృప్తి వారిలో బలంగా ఉంది. పాలనా వ్యవహారాల్లో అక్రమాలు, దందాల ఆరోపణలు ఎదుర్కొన్న పెద్దలు ఇప్పుడు సురక్షితంగా ఇళ్లకే పరిమితం కాగా, క్షేత్రస్థాయిలో ప్రత్యర్థుల నుంచి వచ్చే రాజకీయ ఒత్తిళ్లను, కేసులను తామే భరించాల్సి వస్తోందని కేడర్ ఆందోళన చెందుతోంది. గతంలో పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లులు రాకపోవడం, కొత్తగా సొంత జేబుల నుంచి లక్షలు ఖర్చుపెట్టి పోటీ చేసే ఆర్థిక స్తోమత లేకపోవడం కేడర్‌ను వెనుకడుగు వేసేలా చేస్తోంది.గ్రామస్థాయిలో ప్రత్యర్థులతో ఘర్షణ పడి ఆస్తులు, వ్యాపారాలను నష్టపోవడం కన్నా.. స్థానికంగా సర్దుబాటు రాజకీయాలు చేసుకోవడం లేదా మౌనంగా ఉండటమే మేలనే భావన వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో పెరుగుతోంది. క్షేత్రస్థాయిలో నాయకత్వం నుంచి ఎలాంటి రక్షణ భరోసా లభించనప్పుడు, కేవలం పార్టీ పరువు కాపాడటం కోసం తాము బలిపశువులం కాలేమనే చర్చ గ్రామాల్లో జరుగుతోంది. కార్యకర్తల్లోని ఈ నైరాశ్యాన్ని గుర్తించినందువల్లే జగన్ వారిని ప్రత్యేకంగా పిలిపించి బతిమాలుకోవాల్సిన పరిస్థితి తలెత్తిందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అగ్రనాయకత్వం తన ఉనికిని చాటుకోవడానికి చూస్తున్న ఈ ప్రయత్నాలు క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులకు పొంతన లేకుండా ఉన్నాయి

**ఏకగ్రీవం అనుకోవద్దు..**

స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేలా ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రంగంలోకి దిగారు. రాష్ట్రంలో అన్ని స్థానాలకు పోటీచేయాలని, ఏ ఒక్క స్థానం ఏకగ్రీవం కాకూడదని ఇప్పటికే నియోజకవర్గ ఇంచార్జులకు ఆదేశాలిచ్చిన జగన్ రెడ్డి తాజాగా రాజమండ్రి రూరల్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. కొద్దిరోజుల్లో నిర్వహించే స్థానిక ఎన్నికల్లో విజయం కోసం వెన్నుపోటు పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు పోలీసులను ప్రయోగిస్తారని, వారిని ఎదుర్కొని యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారుప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని భావిస్తున్న ఆయన పార్టీ కేడర్ యుద్ధానికి సిద్ధంగా ఉండాలని పిలుపునివ్వడం ద్వారా ఎన్నికల్లో రాజీ లేని పోరాటం చేస్తామని సంకేతాలు పంపుతున్నారని అంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా, ఎన్నికల హామీలు అమలు చేయడం లేదని, ఈ కారణంగా స్థానిక ఎన్నికల్లో ప్రజలు తమ పార్టీకి ఓటేస్తారని జగన్ రెడ్డి భావిస్తున్నట్లు చెబుతున్నారు కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై జగన్ సుదీర్ఘంగా చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికలను సవాలుగా తీసుకోవాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను, ప్రజా వ్యతిరేక చర్యలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, అదే సమయంలో గతంలో తమ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేయాలని పిలుపునిచ్చారు. “పార్టీకి కార్యకర్తలే వెన్నెముక. రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలి. కూటమి ప్రభుత్వం సాగిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను ఎండగడుతూ, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలి” అని స్పష్టం చేశారు. నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ఉండి, యుద్ధప్రాతిపదికన ఎన్నికలకు సిద్ధం కావాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఏడాదిలో పాదయాత్ర రాజమండ్రి రూరల్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మరోసారి తన పాదయాత్రపై ప్రకటన చేశారు. ఏడాది తర్వాత తాను పాదయాత్ర చేస్తానని, ఎన్నికల వరకు ప్రజల్లోనే ఉంటానని స్పష్టం చేశారు. ఎన్నికల తర్వాత వైసీపీనే అధికారంలోకి వస్తుందని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత తీవ్రంగా ఉందని, అయితే స్థానిక ఎన్నికల్లో అది కనిపించకుండా ఉండేందుకు పోలీసులను వాడుకుంటారని ఆరోపించారు. ప్రభుత్వాన్ని ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరూ యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# పొలిటికల్ ఆడిటింగ్ పూర్తి ?

# విజయసాయిరెడ్డి పార్టీ టార్గెట్ ఇదే !

**నెల్లూరు :** రాజకీయ సన్యాసం తీసుకుంటున్నట్లు ప్రకటించి రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన మాజీ ఎంపీ వి.విజయసాయిరెడ్డి.. ఇప్పుడు అనూహ్యంగా తిరుమల శ్రీవారి సాక్షిగా సరికొత్త రాజకీయ పార్టీ ఏర్పాటును ప్రకటించారు. ఈ నెలలోనే విజయవాడ వేదికగా పార్టీ పేరు, జెండా, విధివిధానాల రోడ్‌మ్యాప్‌ను ప్రకటిస్తానని ఆయన వెల్లడించారు.రాజకీయ సన్యాసం తీసుకుంటున్నట్లు ప్రకటించి రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన మాజీ ఎంపీ వి.విజయసాయిరెడ్డి.. ఇప్పుడు అనూహ్యంగా తిరుమల శ్రీవారి సాక్షిగా సరికొత్త రాజకీయ పార్టీ ఏర్పాటును ప్రకటించారు. ఈ నెలలోనే విజయవాడ వేదికగా పార్టీ పేరు, జెండా, విధివిధానాల రోడ్‌మ్యాప్‌ను ప్రకటిస్తానని ఆయన వెల్లడించారు. అయితే, వైఎస్సార్‌సీపీలో నంబర్ టూగా చక్రం తిప్పి, దేశంలోనే అగ్రశ్రేణి ఆడిటింగ్ మాస్టర్‌గా పేరొందిన విజయసాయిరెడ్డి.. కేవలం ప్రజాసేవ కోసమే కొత్త దుకాణం తెరుస్తున్నారంటే ఎవరూ నమ్మే పరిస్థితి లేదు. రాజకీయాల్లో సొంత పార్టీ నడపడం అంటే ఆర్థికంగా భారీ వ్యయంతో కూడుకున్న వ్యవహారమని తెలిసినా ఆయన ఈ అడుగు వేస్తున్నారంటే, ఆ పెట్టుబడి వెనుక అంతకుమించిన భారీ ప్రయోజనాలు, సరికొత్త లెక్కలు దాగి ఉన్నాయని స్పష్టమవుతోంది. ఈ సరికొత్త రాజకీయ ప్రయోగం వెనుక ప్రధానంగా వినిపిస్తున్న వాదన వ్యక్తిగత, వ్యాపార రక్షణ కవచం . గత ఐదేళ్ల పాలనలో విశాఖపట్నం భూముల వ్యవహారాలు, దసపల్లా భూ వివాదాలు, లిక్కర్ లావాదేవీలు, అనేక ఆస్తుల క్రయవిక్రయాల్లో ఆయనపై లెక్కలేనన్ని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాత ఫైళ్లు తిరగదోడే ప్రమాదం ఉండటం, మరోవైపు సీబీఐ, ఈడీ అక్రమాస్తుల కేసుల విచారణలు కొనసాగుతుండటంతో.. కేవలం సాధారణ పౌరుడిగా ఉంటే చట్టపరమైన ఉచ్చు బిగుస్తుందన్న భయం ఆయనను వెంటాడుతోందన్న ప్రచారం ఉంది. రేపు ఏ విచారణ సంస్థ దర్యాప్తు చేపట్టినా, రాజకీయ కక్షసాధింపు , కొత్త పార్టీ పెట్టినందుకే వేధింపులు అనే ముద్ర వేసి ప్రజాక్షేత్రంలో సానుభూతి పొందడానికి ఒక రాజకీయ పార్టీ హోదాను రక్షణ కవచంగా వాడుకోవాలన్నదే ఆయన మొదటి వ్యూహం



కావొచ్చు.మరో బలమైన రాజకీయ కోణం బీజేపీ పెద్దల గేమ్ ప్లాన్ . ఢిల్లీలోని కమలనాథులతో విజయసాయిరెడ్డికి ఉన్న బలమైన సంబంధాలు అందరికీ తెలిసినవే. ఏపీలో కూటమి బలంగా ఉండటంతో నేరుగా బీజేపీలో చేరడానికి సాంకేతిక, రాజకీయ ఇబ్బందులు ఉన్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు లేదా ఒక వర్గం అసంతృప్తి ఓట్లు వైఎస్సార్ సీపీకి మళ్లీ గంపగుత్తగా పడకుండా నిరోధించేందుకు ఒక ప్రత్యేక టూల్ గా ఈ కొత్త పార్టీని రంగంలోకి దించుతున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తటస్థంగా ఉంటూనే, తెరవెనుక ఢిల్లీ పెద్దల ప్రయోజనాలకు అనుగుణంగా పావులు కదిపేందుకు ఈ వేదిక ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.ఇక మూడో కోణం వైఎస్ జగన్మోహన్ రెడ్డితో మైండ్ గేమ్. వైఎస్సార్‌సీపీలో సజ్జల రామకృష్ణారెడ్డి ప్రాబల్యం పెరిగి తనను పక్కనపెట్టిన నాటి నుంచి రగిలిపోతున్న విజయసాయిరెడ్డి.. తాడేపల్లి ప్యాలెస్‌కు గట్టి చెక్ పెట్టాలని చూస్తున్నారు. వైఎస్ కుటుంబానికి చెందిన నమ్మకస్తుడైన ఆడిటర్‌గా పార్టీలోని ప్రతి నాయకుడి ఆర్థిక మూలాలు, అంతర్గత బలహీనతలు, క్షేత్రస్థాయి నెట్‌వర్క్ ఆయనకు కొట్టినపిండి. కొత్త పార్టీ వేదిక ద్వారా వైఎస్సార్‌సీపీలోని అసంతృప్త నేతలను, ద్వితీయ శ్రేణి కేడర్‌ను తనవైపు తిప్పుకుని జగన్ ఓటు బ్యాంకును చీల్చగలనని బ్లాక్‌మెయిల్ చేసే ఎత్తుగడ కూడా ఇందులో దాగి ఉండవచ్చని పార్టీ వర్గాలు గుసగుసలాడుతున్నాయి.ఒక ప్రాంతీయ పార్టీని స్థాపించి క్షేత్రస్థాయిలో నిలబెట్టడం అనేది సాధారణ వ్యవహారం కాదు. కేవలం మీడియా దృష్టిని ఆకర్షించడానికో లేక బేరసారాల కోసమో పెట్టిన పార్టీలు కాలగర్భంలో కలిసిపోయిన చరిత్ర ఏపీలో ఎన్నో ఉన్నాయి. విజయసాయిరెడ్డి వేస్తున్న ఈ పాచికల వెనుక ఉన్న అసలు లక్ష్యం ? కేసుల నుంచి ఆత్మరక్షణ కోసమా, బీజేపీ రాజకీయ ప్రయోగమా లేక జగన్‌పై ప్రతీకారమా అన్నది ఆయన పార్టీ అధికారిక ప్రకటన చేసి మొదటి అడుగు వేసిన తర్వాతే పూర్తి స్పష్టత రానుంది.

# ప్రకాశంలో ఫ్యాన్ రెక్కలు కకావికలం

**ఒంగోలు :** రాష్ట్రంలో టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచిపోయాయి. 2024 ఎన్నికల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 8నియోజకవర్గాల్లో 6 స్థానల్లో టీడీపీ కూటమి విజయం సాధించింది. అప్పటివరకు అధికారంలో వున్న వైసీపీ కేవలం రెండు చోట్ల మాత్రమే అతి కష్టం మీద గెలిచింది. ఒంగోలు పార్లమెంట్ స్థానంలో కూడా టీడీపీ జెండా ఎగరేసింది. ఇది అందరికీ తెలిసిందే. ఈ రెండేళ్ల కాలంలో టీడీపీ బలం ఏమాత్రం తగ్గిన దాఖలాలు లేవు. వైసీపీ పుంజుకున్న ఆనవాళ్లు కూడా కనిపించడం లేదు. ఇంకా చెప్పాలంటే ఘోర ఓటమి నుంచి వైసీపీ ఇంకా కోలుకోలేదు. జిల్లాలోని అన్నీ నియోజకవర్గాల్లో ఆ పార్టీకి నాయకత్వం లేకుండా పోయిన పరిస్థితి కనిపిస్తుంది. ఒంగోలు పార్లమెంట్ కు కనీసం ఇంచార్జిని కూడా నియమించుకోలేని దీనస్థితిలో కొట్టు మిట్టాడుతోంది. గత ఎన్నికల్లో ఇక్కడ నుంచి పోటీ చేసిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నాలుగు రోజులు హడావుడి చేసినప్పటికి ఇప్పుడు ఇటు వైపు తొంగిచూడటం లేదు. ఈసారి ఎన్నికల్లో కొత్తగా అభ్యర్థిని వెదుక్కోవాల్సిన దుస్థితి వుంది. ఇక ఒంగోలు అసెంబ్లీ



నియోజకవర్గంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి ఫ్యాన్ స్విచ్చాఫ్ చేసి వెళ్లిపోయాక కార్యకర్తలు ఉక్కపోతతో అల్లాడి పోతున్నారు. చుండూరి రవిబాబు ఇంచార్జిగా పనిచేస్తున్నప్పటికీ పార్టీ శ్రేణులకు నమ్మకం కలిగించలేక పోతున్నాడు. కొండపి నియోజకవర్గంలో మరో మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ ఇష్టం లేని కాపురం చేస్తున్నారు. మాటి మాటికీ పాత ఇంటి వైపు తొంగి చూస్తున్నారు. గిద్దలూరులో కుందూరు నాగార్జున రెడ్డి పరిస్థితి కూడా అంతే. ఆయనకు మార్కాపురం మీదనే మనసుంది.గిద్దలూరులో పోటీ చేస్తే గెలిచే అవకాశం ఉన్నప్పటికీ అన్నా రాంబాబు మార్కాపురం వదిలి పెట్టనని మంకు పట్టు పడుతున్నారు. ఎర్రగొండ పాలెంలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కు ఆదిమూలపు సురేష్ తలనొప్పిగా తయారయ్యాడు. దర్శిలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివ ప్రసాద్ కు పార్టీలో సమస్య లేదు కానీ టీడీపీ ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మి నుంచి గట్టి పోటీ ఎదురవుతోంది. కనిగిరిలో దద్దాల నారాయణను బలవంతంగా కొనసాగిస్తున్నారని పార్టీ శ్రేణులు చెప్పుకుంటున్నారు. ఇకపోతే అద్దంకి నియోజకవర్గం వైసీపీకీ మింగుడు పడటం లేదు. 2019లో కూడా అక్కడ గొట్టిపాటి రవికుమార్ టీడీపీ జెండా ఎగరేశారు. ఇప్పుడు మంత్రిగా మరింత పట్టు సాధించారు. ఇక్కడ వైసీపీకి సీజన్ కు ఒకరు చొప్పున ఇంచార్జిలు మారుతున్నారు. ప్రస్తుతం అశోక్ కుమార్ ఇంచార్జిగా వున్నారు. ఈయన కొనసాగుతారో, కొత్త ఇంచార్జి వస్తాడో కేడర్ కు తెలియదు. కొండపిలో కూడా వైసీపీకి ఒక ఇంచార్జి లేడు. పార్ట్ టైమ్ లీడర్ గా సురేష్ వ్యవహారిస్తున్నట్లు కార్యకర్తలు చెప్పుకుంటున్నారు. ఒంగోలు ఎంపీ సీటు ఖాళీగా వుంది. ఇలాంటి పరిస్థితిలో పార్టీ ఎప్పటికి కోలుకుంటుందో ఏమో అని వైసీపీ శ్రేణులు గొనుక్కుంటున్నారు.

## ఎంపీ అవినాష్‌రెడ్డి నివాసంలో ఈడీ సోదాలు

-మొదటిపేజీ తరువాయి

భారీగా నగదు అక్రమ మార్పిడి, మనీ లాండరింగ్ జరిగినట్లు స్పష్టమవడంతో ఈ సొమ్మును నిందితులకు ఎవరిచ్చారు? దీని వెనుక ఎవరున్నారు? ఇంత మొత్తం ఎక్కడినుంచి వచ్చింది? అనే కోణాల్లో హైదరాబాద్‌లోని జోనల్ ఈడీ అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. 5 బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో 7 చోట్ల సోదాలు చేశారు.

**దస్తగిరి ఇంట్లోనూ తనిఖీలు:**

ఎంపీ అవినాశ్‌రెడ్డికి చెందిన హైదరాబాద్ కోకాపేటలోని ఓపెన్ స్కైస్‌లోని నివాసంతో పాటు పులివెందులలోని ఆయన ఇంట్లోనూ అధికారులు సోదాలు చేశారు. పులివెందులలో ఇంటికి తాళం వేసి ఉండటంతో కొద్దిసేపు బయటే వేచి ఉన్నారు. కాసేపటికి అవినాశ్‌రెడ్డి చిన్నాన్న మనోహర్‌రెడ్డిని పిలిపించి తాళం తెరిపించారు. హత్య కేసులో కీలక నిందితులు సునీల్ యాదవ్, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి నివాసాల్లోనూ సోదాలు చేశారు. తొండూరు మండలం టి. తుమ్మలపల్లిలో ఉంటున్న మరో నిందితుడు ఎర్ర గంగిరెడ్డి, అప్రూవర్‌గా మారిన దస్తగిరి ఇంట్లోనూ తనిఖీలు చేశారు.

శివశంకర్‌రెడ్డి కుమారుడు డాక్టర్ చైతన్య రెడ్డిని ఈడీ అధికారులు కడప నుంచి పిలిపించారు. శివశంకర్‌రెడ్డి నివాసంలో అతన్ని విచారించారు. 2023 నవంబర్‌లో వైద్య శిబిరం ఏర్పాటు పేరిట కడప జైలుకు వెళ్లిన చైతన్యరెడ్డి అక్కడ రిమాండ్ ఖైదీగా ఉన్న దస్తగిరిని బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో చైతన్యరెడ్డిని విచారించినట్లు తెలుస్తోంది. సోదాల్లో అవినాశ్ రెడ్డి నివాసం నుంచి లెక్కతేలని 24 లక్షల రూపాయల నగదు, 2 బ్యాంక్ లాకర్ల తాళాలు, కీలక డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు ప్రకటించారు. హత్యకు సంబంధించిన 40 కోట్ల సుపారీపై దృష్టి సారించినట్లు వెల్లడించారు.

## ఈ నెల 29 నుంచి సీడ్ యాక్సెస్ రహదారి మూడో దశ పనులు

-మొదటిపేజీ తరువాయి

విజయవంతంగా జరిగిందని చెప్పారు. రాజధాని నిర్మాణంలో భాగంగా ప్రస్తుతం ఇన్నర్ రింగ్ రోడ్డు, రైల్వే లైన్ నిర్మాణంపై దృష్టి సారించామని.. ఆ తర్వాత విమానాశ్రయం నిర్మాణంపై నిర్ణయం తీసుకుంటామని మంత్రి చెప్పారు. ఇకపై ప్రతినెలా ఒక్కో టవర్ నిర్మాణం పూర్తి చేస్తామని వెల్లడించారు. రైతుల ప్లాట్ల అభివృద్ధి కోసం ఈనెల 27న టెండర్లు ఓపెన్ చేస్తున్నామని, ఆ తర్వాత వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు.

## ఏపీ మున్సిపాలిటీల సమూల ప్రక్షాళన

-మొదటిపేజీ తరువాయి

ఉత్తర్వులు జారీ చేసింది. మున్సిపాలిటీల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతిలో ముందుకెళ్తోంది. మంజూరైన రూ.7,469.46 కోట్లలో రూ.5,500 కోట్లు మూలధన పనులకు, మిగతా రూ.1,969.46 కోట్లు పదేళ్ల వడ్డీ చెల్లింపుల కోసం కేటాయించారు. ఈ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 4,388 కి.మీ మేర రోడ్ల నిర్మాణం, 541 పార్కులు, 1,186 కి.మీ సెంట్రల్ మీడియన్లు, 20,340 వీధి దీపాలు ఏర్పాటు చేయనున్నారు. ప్రాజెక్టు వ్యయంలో 40 శాతం అంటే రూ.2,200 కోట్లు, ప్రభుత్వం ఎల్ఆర్ఎస్/బీపీఎస్ నిధుల ద్వారా ముందుగా చెల్లిస్తుంది.

**పదేళ్ల పాటు నిర్వహణ**

మిగతా 60 శాతం అంటే రూ.3,300 కోట్లు గుత్తేదారు సంస్థ భరిస్తుంది. పనులు పూర్తయిన తర్వాత పదేళ్ల పాటు నిర్వహణ బాధ్యత కూడా ఆ సంస్థదే. ఎస్క్రో ఖాతా ద్వారా 40 త్రైమాసిక వాయిదాల్లో ప్రభుత్వం వారికి నిధులు చెల్లిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా పట్టణాల్లో మౌలిక వసతుల లేమిపై ప్రభుత్వం శాస్త్రీయంగా గ్యాప్ అసెస్‌మెంట్ నిర్వహించింది. అమృత్ 2.0, ఏఐఐబీ, యూఐడీఎఫ్ పథకాల ద్వారా ఇప్పటికే రూ.15,274 కోట్ల పనులు జరుగుతున్నాయి. అభివృద్ధి పనులను విడివిడిగా కాకుండా రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు తదితర పనులన్నింటినీ ఒకేసారి సమగ్రంగా చేపట్టాలని పురపాలక శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. జనాభా వృద్ధి, భవిష్యత్ అవసరాలకు ముందే మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్? కుమార్ వెల్లడించారు.

**తొలిదశలో 1,153 ఎలక్ట్రిక్ ఆటోలు**

పట్టణాభివృద్ధితో పాటు పారిశుద్ధ్యం, రాజధాని నిర్మాణాలపైనా సర్కారు ప్రత్యేక దృష్టి సారించింది. చెత్త రహిత పట్టణాల కోసం 108 సమీకృత ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలకు ఇప్పటికే వర్క్ ఆర్డర్లు జారీ చేసింది. ఇంటింటి చెత్త సేకరణ కోసం తొలిదశలో 1,153 ఎలక్ట్రిక్ ఆటోలను స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో రంగంలోకి దించుతోంది. రాజధాని అమరావతిలో మౌలిక వసతుల కోసం ఏకంగా రూ.66,802 కోట్ల పనులు మంజూరు కాగా, ఇప్పటికే రూ.43,422 కోట్ల పనులు మొదలయ్యాయి. పెండింగ్‌లో ఉన్న ఏపీ టిడ్కో ఇళ్ల నిర్మాణాలను 2026 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది.

## పాపం..వంశీమోహన్ కర్మ రిటర్న్స్

**విజయవాడ:** ఉమ్మడి కృష్ణా జిల్లా రాజకీయాల్లో ఒకప్పుడు తిరుగులేని నాయకుడిగా, గన్నవరం నియోజకవర్గంలో చక్రం తిప్పిన మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ పరిస్థితి ఇప్పుడు సొంత పార్టీలోనే అత్యంత దయనీయంగా మారిందనే చర్చ జోరందుకుంది. వైఎస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని కలిసేందుకు విమానాశ్రయానికి వెళ్లిన వంశీకి అక్కడ విచిత్రమైన, అవమానకరమైన పరిస్థితి ఎదురైంది. వీఐపీ విభాగానికి లేదా ప్రత్యేక పరిధికి అనుమతి దక్కకపోవడంతో, ఆయన సాధారణ కార్యకర్తలు, అభిమానులతో పాటు బారికేడ్ల వెనుక నిలబడాల్సి వచ్చింది. జగన్ బయటకు వచ్చే క్రమంలో ఆయన దృష్టిలో పడేందుకు మిగతా వారితో పాటు తోసుకుంటూ వెళ్లి పలకరించడానికి ప్రయత్నించిన దృశ్యాలు ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.ఒకప్పుడు నియోజకవర్గంలో సొంత ముద్ర వేసుకుని, అసెంబ్లీలోనూ బలమైన నేతగా నిలిచిన వంశీలాంటి సీనియర్ నేత.. ఈ రకంగా పలకరింపు కోసం నిలబడటం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ వీడియోలు బయటకు రావడంతో సోషల్ మీడియా నెటిజన్ల నుంచి, ఆయన అభిమానుల నుంచి విభిన్న ప్రతిస్పందనలు వ్యక్తమవుతున్నాయి. గతంలో గన్నవరంలో ఒక వెలుగు వెలిగిన నాయకుడికి, ఈరోజు సొంత పార్టీ అధినేతను కనీసం గౌరవగా పలకరించే వెసులుబాటు కూడా లేకపోవడం ఏంటి అంటూ పలువురు సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు మాత్రం అధికారంలో ఉన్నప్పుడు చేసిన అతి రాజకీయాలే ఆయనను ఈ స్థితికి తెచ్చాయని విమర్శిస్తున్నారు.ఈ ఘటనతో వల్లభనేని వంశీ అనుచరులు, స్థానిక వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు తీవ్ర అసంతృప్తితో గుసగుసలాడుతున్నారు. నియోజకవర్గ స్థాయిలో సుదీర్ఘకాలం కీలకంగా వ్యవహరించి, పార్టీ కోసం అనేక రకాల సవాళ్లను ఎదుర్కొన్న మాజీ ఎమ్మెల్యేలకు, సీనియర్ నాయకులకు కనీస ప్రాధాన్యత ఇవ్వకుండా ఈ రకంగా విమానాశ్రయం బయట రోడ్డుపై లేదా బారికేడ్ల వెనుక నిలబెట్టడం ఎంతమాత్రం సమర్థనీయం కాదని వారు అభిప్రాయపడుతున్నారు. పార్టీ నాయకత్వమే ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, జగన్‌ను విడిగా కలిసే సమయాన్ని లేదా తగిన గౌరవాన్ని కల్పించి ఉండాల్సిందని స్థానిక నాయకత్వం బహిరంగంగానే పెదవి విరుస్తోంది. 2024 అసెంబ్లీ ఎన్నికల పరాజయం తర్వాత వైఎస్ఆర్‌సీపీలో లీడర్‌షిప్ మేనేజ్‌మెంట్ స్పష్టంగా కనిపిస్తోంది. అధికారంలో ఉన్నప్పుడు నడిచిన వ్యవస్థ వేరు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు శ్రేణులను, సీనియర్ నేతలను గౌరవించుకునే విధానం వేరు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం నిలబడిన మాజీ ఎమ్మెల్యేలను ఇలా సాధారణ కేడర్ తరహాలో నెట్టివేస్తే, రాబోయే రోజుల్లో మిగతా నేతల్లో కూడా నిరాశ పెరిగి పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. వంశీకి జరిగిన ఈ వీధి పరాభవం ద్వితీయ శ్రేణి నాయకుల్లో మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసే అంశంగా మారింది. గన్నవరం రాజకీయంలో ఎంతో ప్రాబల్యం ఉన్న వల్లభనేని వంశీకి ఎదురైన ఈ అనుభవం.. వైఎస్ఆర్‌సీపీలో నేతలకు దక్కుతున్న ప్రాధాన్యతపై అనుమానాలు రేకెత్తిస్తోంది. కేవలం ప్రచారానికి, కార్యకర్తలను సమీకరించడానికే సీనియర్లను వాడుకుని, అధినేతను కలిసే సమయంలో సాధారణ జనంలా నిలబెట్టే సంస్కృతి తగదని సొంత పార్టీ నేతలే భావిస్తున్నారు.

## జడ్పీ హైస్కూల్లో పిఎస్ టీచర్ కు దరఖాస్తుల ఆహ్వానం..

ఎంఈఓ శ్రీనివాస్.



**జీలుగుమిల్లి. (మీ వార్త ప్రతినిధి)** జీలుగుమిల్లి జడ్పీ హైస్కూల్లో 2026 -27 విద్యా సంవత్సరంలో తాత్కాలిక ప్రతిపాదికన ( పిఎస్) ఫిజికల్ సైన్స్ సబ్జెక్టు బోధించేందుకు అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి కే శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 నెలల కాలపరిమితికి ఫిజికల్ సైన్స్ బోధించేందుకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ఆయన తెలిపారు. దరఖాస్తులు ఆఖరి తేదీ ఈ నెల 21వ తేదీ శుక్రవారం సాయంత్రం 5గంటల లోపు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు.

## అనారోగ్యంతో మృతి చెందిన వ్యక్తికి

ఉప్పాల ఆర్థిక సాయం



**పెడన తస్టు 19(మీ వార్త ప్రతినిధి)** కృష్ణాజిల్లా పెడన మండలం దావోజిపాలెం గ్రామానికి చెందిన కటికల యాకోబు 65 సం"గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఉంటూ మంగళవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న లిపెడన నియోజ్వకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జి శ్రీ ఉప్పాల రాము కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు..

## చిన్న బ్రహ్మయ్య చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



**యర్రగొండపాలెం, ఆగస్టు 19 ( మీ వార్త ప్రతినిధి ):**రాష్ట్ర బీసీ సెల్ సెక్రటరీ మూడమంచు బాల గురవయ్య కుమారుడు చిన్న బ్రహ్మయ్య ఇటీవల అనారోగ్య కారణం గా మృతి చెందారు. బుధవారం దశదిన కర్మ కార్యక్రమానికి యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ హాజరై అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబంతో పార్టీకి ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. బాల గురవయ్య తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ గాఢ సానుభూతిని తెలియజేసి ధైర్యంగా ఉండమని భరోసా ఇచ్చారు..ఈ కార్యక్రమంలో మండల వైస్సార్సీపీ కన్వీనర్ ముసలారెడ్డి, గ్రామ సర్పంచ్ అరుణ భాయ్ జడ్పీటీసీ చేదురి విజయభాస్కర్ నియోజకవర్గ వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అన్నారుగూడెంలో అభివృద్ధి,పారిశుద్ధ్య పనులకు శ్రీకారం.

వర్షపు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం సైడ్ డ్రైనేజీలకై పరిశీలన - మాజీ ఎంపీపీ

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టితో పటిష్ట చర్యలు -సర్పంచ్ గొడ్ల ప్రభాకర్.



**తల్లాడ మీ వార్త ప్రతినిధి.**21.8.2026 అన్నారుగూడెంలో గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్యం,మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అన్నారుగూడెం గ్రామంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. వర్షాకాలంలో రహదారులపై వర్షపు నీరు నిల్వ ఉండకుండా,నీటి ప్రవాహానికి ఆటంకాలు లేకుండా సైడ్ డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టేందుకు పంచాయతీరాజ్ ఏఈతో కలిసి పలు ప్రాంతాలను పరిశీలించారు.

గ్రామంలోని సమస్యాత్మక ప్రాంతాలను స్వయంగా పరిశీలించిన దొడ్డ శ్రీనివాసరావు,వర్షపు నీటి పారుదలకు అనుకూలంగా డ్రైనేజీ నిర్మాణాలకు అవసరమైన ప్రదేశాలను గుర్తించి, పనుల ప్రణాళికపై అధికారులతో చర్చించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**నూతన కలుపు ముందు స్ప్రే పంపును ప్రారంభించిన సర్పంచ్ :**
అదేవిధంగా గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామంలోని పిచ్చి మొక్కలు,గడ్డి తదితరాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు గడ్డి మందు పిచికారి చేసే పంపును ప్రారంభించారు. గ్రామంలో చెత్త, వ్యర్థాలు పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగిస్తూ పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా చర్యలు కొనసాగిస్తామని సర్పంచ్ తెలిపారు.గ్రామ అభివృద్ధి పనులతో పాటు పారిశుద్ధ్యానికి కూడా సమాన ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు గ్రామ సర్పంచ్ ఈ సందర్భంగా తెలిపారు.

## తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు రండి

-మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్‌రెడ్డి బృందం సందర్శించింది. తెలంగాణతో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ భాగస్వామ్య అవకాశాలు రాష్ట్ర యువతకు ప్రపంచస్థాయి విద్య, పరిశోధన అవకాశాలు కల్పించే అంశాలపై ప్రముఖ విద్యావేత్తలతో చర్చించారు. వర్సిటీ పరిధిలోని బ్లావాట్‌నిక్ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌కు చెందిన ప్రొఫెసర్ మాయా ట్యూడర్, బేలియోల్ కాలేజీకి చెందిన ప్రొఫెసర్ ఫైసల్ దేవ్జీతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. తెలంగాణ రైజింగ్ విజన్?తో పాటు హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విద్యా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికలు, చర్యలను వివరించారు.

**విద్యా, పరిశోధన అవకాశాలపై చర్చ**

ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లు, ప్రత్యేక పరిశోధన సామర్థ్యాలు, విస్తృతమైన విద్యా వ్యవస్థను హైదరాబాద్‌కు తీసుకురావాలని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రతినిధులను రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. హైదరాబాద్‌లో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ యువతకు, ఉద్యోగ నిపుణులకు ప్రపంచస్థాయి విద్యా, పరిశోధన అవకాశాలు అందించేందుకు ముందుకు రావాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ జాతీయ విద్యా విధానం ప్రకారం తెలంగాణలో విదేశీ విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు అవకాశాలు, ప్రయోజనాలపై సీఎం

## ఏపీ ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్యాడర్ సమావేశం.

**పోలవరం,మీ వార్త ఆగస్టు 19** పోలవరం మండలంలోని తెలుగుదేశం పార్టీ




కార్యాలయంలో క్యాడర్ సమావేశం బుధవారం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పోలవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్, ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.రాబోయే రోజుల్లో గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను వివరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రతి కార్యకర్తకు నాయకత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మంగిన వెంకటరమణ, డోకుల నాగేశ్వరావు, ఆకుల రాజా,పోతుల శ్రీను, పాదం ప్రసాద్, వి. మంగతయరు చిన్నారి, కోడి శ్రీను, యడ్ల వినోద్, పిల్లి నాగరాజు, మాగంటి రాము, నల్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా లో లెప్టోస్పిరోసిస్ శిక్షణా వర్క్‌షాప్ --




**మచిలీపట్నం ఆగస్టు 19(మీ వార్త ప్రతినిధి)** లెప్టోస్పిరోసిస్ వ్యాధి వ్యాప్తి (అవుట్‌బ్రేక్) దర్యాప్తు మరియు ప్రతిస్పందనపై రెండు రోజుల సిమ్యులేషన్ ఆధారిత శిక్షణా వర్క్‌షాప్‌ను 2026 ఆగస్టు 18--19 తేదీలలో కృష్ణా జిల్లాలోని ధాత్రి కన్వెన్షన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆగస్టు 18న డి ఎం అండ్ హెచ్ ఓ, డి ఎ హెచ్ ఓ మరియు డి ఎస్ ఓ లు ప్రారంభించారు. వన్ హెల్త్ విధానంలో భాగంగా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ శిక్షణలో మానవ ఆరోగ్యం, పశుసంవర్ధక శాఖ, పాఠశాల ఆరోగ్యం, బిసి ఎస్ సి ఎస్ టి సంక్షేమం, ఆహార భద్రత మరియు వైద్య విద్య శాఖలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు. వ్యాధి ముందస్తు గుర్తింపు, నిఘా, ప్రయోగశాల నిర్ధారణ, వ్యాధి వ్యాప్తి దర్యాప్తు, కేసుల నిర్వహణ, పర్యావరణ పరిస్థితుల అంచనా, ప్రమాద సమాచార ప్రసారం మరియు సమన్వయంతో కూడిన ప్రతిస్పందన వంటి అంశాలపై శిక్షణ అందించారు. ముఖ్యంగా భారీ వర్షాలు మరియు వరదలు సంభవించే సమయంలో లెప్టోస్పిరోసిస్ వ్యాధి వ్యాప్తిని నివారించడం మరియు నియంత్రించడం కోసం, వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం, జిల్లా స్థాయి సన్నద్ధతను పెంపొందించడం మరియు వ్యాధి వ్యాప్తికి వేగవంతంగా స్పందించే సామర్థ్యాన్ని మెరుగుపరచడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా ఉంది.

## అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ధర్న



**మలికిపురం ఆగస్ట్ 19 ( మీ వార్త విలేఖరి ఐ రవి)** నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, నూతన పరిశ్రమలను స్థాపించాలని తదితర డిమాండ్ల పరిష్కారం చేయాలని బుధవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం తాసిల్దార్ కార్యాలయం వద్ద అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్ ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తాసిల్దార్ కు మెమోరాండం సమర్పించారు. ఈ మేరకు ధర్నాల్లో పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భార్తీ చేయాలని, జిల్లాలో గ్యాస్ ఆధారిత, కొబ్బరి ఆధారిత పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉద్యోగాలు కల్పించాలని, నెలకు 3000/- రూపాయల నిరుద్యోగ భృతి ఇవ్వాలని,రాజోలు ఎస్సీ బాలుర వసతి గృహాన్ని వెంటనే నిర్మించి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చే పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ రాజోలు నియోజకవర్గ కన్వీనర్ వై వెంకట్, నాయకులు పి ఆనంద్, వి చిట్టిబాబు, డి రమేష్ యడ్ల మాణిరావు లు నాయకత్వం వహించగా దళిత చైతన్య వేదిక నాయకులు బత్తుల. మురళి కృష్ణ, మట్టా. చిలకపాటి. శ్రీధర్, బుంగ శ్రీను, దళిత జేఏసీ నాయకులు తోటే. ప్రతాప్, ఎస్సీ వెల్ఫేర్ రాజోలు మండల కన్వీనర్ మట్టా సురేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు అరుణ్, విజయ్, ఎండీ రషీద్ తదితరులు మద్దతు తెలియచేసారు.

## గ్రంధాలయ రికార్డులను పరిశీలించిన చైర్మెన్ జుత్తిగ నాగరాజు

**టి. నరసాపురం, ఆగస్టు 19 ( మీ వార్త విలేఖరి ):**గ్రంధాలయాలు తనిఖీలలో భాగంగా జిల్లా గ్రంధాలయ చైర్మన్ జుత్తిగ నాగరాజు టి. నర్సాపురం గ్రామశీలోని గ్రంధాలయాన్ని బుధవారం సందర్శించి, రికార్డులను మరియు గ్రంధాలయం నిర్వాహణ తీరును తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పలు సూచనల చేశారు.దీనిలో భాగంగా మండలం జనసేన పార్టీ అధ్యక్షులు, పి ఏ సి ఎస్ చైర్మన్ అడపా నాగరాజు మరియు టి నర్సాపురం గ్రామ అధ్యక్షులు పాలేటి సత్తిబాబు ఆయనను కలిసి సాలువ కప్పి సన్మానం చేసి పూలదండలు వేసి ఆయనకు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమం లో టి నర్సాపురం మండల జనసేన నాయుకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.



## స్పెషల్ ఆఫీసర్ సాయి రాజు అధ్యక్షతన గూటాలలో గ్రామసభ..

నిలిచిపోయిన గూటాల ఫెర్రీ రేవు పునః ప్రారంభానికి ప్రజాభిప్రాయ సేకరణ..




**పోలవరం మీ వార్త ఆగస్టు 19**ఏలూరు జిల్లా పోలవరం మండలం గూటాల గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ పోలవరం తహసిల్దార్ సాయిరాజు ఆధ్వర్యంలో బుధవారం గ్రామ సభ నిర్వహించి గత కొన్ని ఏళ్లుగా నీలిచిపోయిన గూటాల ,వంగలపూడి పెర్రి రేవు గురించి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా పోలవరం ఎంపిపి సుంకర వెంకటరెడ్డి ఎంపీడీఓ జి. మాణికుమారి పాల్గొన్నారు. అనంతరంగ్రామానికి కావలసిన అభివృద్ధి పనులను గుర్తించడం మరియు ప్రణాళికలు తయారు చేయడం,ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం,గ్రామ పంచాయతీ వార్షిక బడ్జెట్, ఆదాయ-వ్యయాలను పరిశీలించి ఆమోదించడం,గ్రామంలో పారిశుద్ధ్యం, తాగునీరు వంటి ప్రాథమిక సౌకర్యాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవడం వంటి వంటి పలు అంశాలపై చర్చించారు. గూటాల పేర్రీ రేవు నుండి పడవ ప్రయాణం ద్వారా వంగలపూడి, సీతానగరం, రాజమండ్రి పరిసర గ్రామాలకు తక్కువ ఖర్చుతో అతి తక్కువ సమయంలో చేరుకోవచ్చని గూటాల ఫెర్రీ రేవును పునః ప్రారంభించాలని తహసిల్దార్ ను గ్రామస్తులు కోరారు. గూటాల పేర్రీ రేవు కు సంబంధించిన అన్ని విషయాలను, ప్రజల అభిప్రాయాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఫెర్రీ రేవు పునః ప్రారంభించేందుకు కృషి చేస్తానని తహసిల్దార్, ఎంపీడీవో లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్, ఏవో సిహెచ్ శ్రీనివాస్ బాబు, డిప్యూటీ తహసీల్దార్ కంభంపాటి శ్రీనివాసరావు, పోలవరం ఎస్సై పి. అప్పారావు,గూటాల సెక్రటరీ పద్మశ్రీ,, పట్టిసీమ సెక్రటరీ యు. రాజారావు, టిడిపి మాజీ మండల అధ్యక్షులు పాపోలు గణపతి రత్తయ్య, ఏనుగుల శ్రీనివాస్, జనసేన నాయకులు ఆటపాక వెంకటేశ్వరరావు, బిజెపి నాయకులు గంటా శ్రీను,కూటమి నాయకులు సచివాలయం సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నా

## స్పెషల్ ఆఫీసర్ సాయి రాజు అధ్యక్షతన గూటాలలో గ్రామసభ..

నిలిచిపోయిన గూటాల ఫెర్రీ రేవు పునః ప్రారంభానికి ప్రజాభిప్రాయ సేకరణ..



పోలవరం మీ వార్త ఆగస్టు 19 ఏలూరు జిల్లా పోలవరం మండలం గూటాల గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ పోలవరం తహసిల్దార్ సాయిరాజు ఆధ్వర్యంలో బుధవారం గ్రామ సభ నిర్వహించి గత కొన్ని ఏళ్లుగా నీలిచిపోయిన గూటాల ,వంగలపూడి పెర్రి రేవు గురించి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా పోలవరం ఎంపిపి సుంకర వెంకటరెడ్డి ఎంపీడీఓ జి. మాణికుమారి పాల్గొన్నారు. అనంతరం గ్రామానికి కావలసిన అభివృద్ధి పనులను గుర్తించడం మరియు ప్రణాళికలు తయారు చేయడం,ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం,గ్రామ పంచాయతీ వార్షిక బడ్జెట్, ఆదాయ-వ్యయాలను పరిశీలించి ఆమోదించడం,గ్రామంలో పారిశుద్ధ్యం, తాగునీరు వంటి ప్రాథమిక సౌకర్యాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవడం వంటి వంటి పలు అంశాలపై చర్చించారు. గూటాల పేర్రీ రేవు నుండి పడవ ప్రయాణం ద్వారా వంగలపూడి, సీతానగరం, రాజమండ్రి పరిసర గ్రామాలకు తక్కువ ఖర్చుతో అతి తక్కువ సమయంలో చేరుకోవచ్చని గూటాల ఫెర్రీ రేవును పునః ప్రారంభించాలని తహసిల్దార్ ను గ్రామస్తులు కోరారు. గూటాల పేర్రీ రేవు కు సంబంధించిన అన్ని విషయాలను, ప్రజల అభిప్రాయాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఫెర్రీ రేవు పునః ప్రారంభించేందుకు కృషి చేస్తానని తహసిల్దార్, ఎంపీడీవో లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్, ఏవో సిహెచ్ శ్రీనివాస్ బాబు, డిప్యూటీ తహసీల్దార్ కంభంపాటి శ్రీనివాసరావు, పోలవరం ఎస్సై పి. అప్పారావు,గూటాల సెక్రటరీ పద్మశ్రీ,, పట్టిసీమ సెక్రటరీ యు. రాజారావు, టిడిపి మాజీ మండల అధ్యక్షులు పాపోలు గణపతి రత్తయ్య, ఏనుగుల శ్రీనివాస్, జనసేన నాయకులు ఆటపాక వెంకటేశ్వరరావు, బిజెపి నాయకులు గంటా శ్రీను,కూటమి నాయకులు సచివాలయం సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఆఫీసర్ సాయి రాజు అధ్యక్షతన గూటాలలో గ్రామసభ..

నిలిచిపోయిన గూటాల ఫెర్రీ రేవు పునః ప్రారంభానికి ప్రజాభిప్రాయ సేకరణ..



పోలవరం మీ వార్త ఆగస్టు 19 ఏలూరు జిల్లా పోలవరం మండలం గూటాల గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ పోలవరం తహసిల్దార్ సాయిరాజు ఆధ్వర్యంలో బుధవారం గ్రామ సభ నిర్వహించి గత కొన్ని ఏళ్లుగా నీలిచిపోయిన గూటాల ,వంగలపూడి పెర్రి రేవు గురించి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా పోలవరం ఎంపిపి సుంకర వెంకటరెడ్డి ఎంపీడీఓ జి. మాణికుమారి పాల్గొన్నారు.అనంతరం గ్రామానికి కావలసిన అభివృద్ధి పనులను గుర్తించడం మరియు ప్రణాళికలు తయారు చేయడం,ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం,గ్రామ పంచాయతీ వార్షిక బడ్జెట్, ఆదాయ-వ్యయాలను పరిశీలించి ఆమోదించడం,గ్రామంలో పారిశుద్ధ్యం, తాగునీరు వంటి ప్రాథమిక సౌకర్యాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవడం వంటి వంటి పలు అంశాలపై చర్చించారు.గూటాల పేర్రీ రేవు నుండి పడవ ప్రయాణం ద్వారా వంగలపూడి, సీతానగరం, రాజమండ్రి పరిసర గ్రామాలకు తక్కువ ఖర్చుతో అతి తక్కువ సమయంలో చేరుకోవచ్చని గూటాల ఫెర్రీ రేవును పునః ప్రారంభించాలని తహసిల్దార్ ను గ్రామస్తులు కోరారు. గూటాల పేర్రీ రేవు కు సంబంధించిన అన్ని విషయాలను, ప్రజల అభిప్రాయాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఫెర్రీ రేవు పునః ప్రారంభించేందుకు కృషి చేస్తానని తహసిల్దార్, ఎంపీడీవో లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్, ఏవో సిహెచ్ శ్రీనివాస్ బాబు, డిప్యూటీ తహసీల్దార్ కంభంపాటి శ్రీనివాసరావు, పోలవరం ఎస్సై పి. అప్పారావు,గూటాల సెక్రటరీ పద్మశ్రీ,, పట్టిసీమ సెక్రటరీ యు. రాజారావు, టిడిపి మాజీ మండల అధ్యక్షులు పాపోలు గణపతి రత్తయ్య, ఏనుగుల శ్రీనివాస్, జనసేన నాయకులు ఆటపాక వెంకటేశ్వరరావు, బిజెపి నాయకులు గంటా శ్రీను,కూటమి నాయకులు సచివాలయం సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ పదవిపై జనసేనలో అసంతృప్తి..!

**పుట్టినరోజు సమావేశం పేరుతో మేయర్ తీర్మానమా?**

**ఎవరినీ సంప్రదించకుండా ఏకగ్రీవ తీర్మానం ఎలా చేస్తారు?**



**మచిలీపట్నం ఆగస్టు 21(మీ వార్త ప్రతినిధి)** ంచిపట్నం మేయర్ పదవి వ్యవహారం జనసేన పార్టీలో అంతర్గత విభేదాలకు తెరలేపుతోంది. బండి రామకృష్ణను మేయర్‌గా ఏకగ్రీవంగా ప్రతిపాదిస్తూ సంతకాల సేకరణ చేపట్టి పార్టీ అధిష్టానానికి పంపడంపై జనసేన నేత కొట్టే వెంకఅసలు ఏకగ్రీవం ఎక్కడ జరిగింది? కొంతమంది మాత్రమే సంతకాలు చేస్తే.. దానిని పార్టీ మొత్తం ఏకగ్రీవ నిర్ణయంగా ఎలా చూపిస్తారు? అంటూ ఆయన ప్రశ్నించారు. మేయర్ పదవికి సంబంధించి ఇంకా చాలామంది నాయకులు, ప్రజాప్రతినిధులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయాల్సి ఉందని, అందరి అభిప్రాయం తీసుకోకుండానే హడావిడిగా తీర్మానం చేయడం సరికాదని అన్నారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల ప్రణాళికపై చర్చించేందుకు పిలిచి, సమావేశంలో మేయర్ పదవికి సంబంధించిన తీర్మానం రాసుకుని సంతకాల సేకరణ చేయడం వెనుక ఆంతర్యం ఏమిటని కొట్టే వెంకట్రావు నిలదీశారు. గతంలో టీడీపీలో పనిచేసిన తనను జనసేనలోకి తీసుకువచ్చే సమయంలో తన రాజకీయ అనుభవం, ప్రజల్లో ఉన్న ఆదరణను గుర్తించి మేయర్ పదవికి తగిన అర్హత కలిగిన వ్యక్తిగా తనను నమ్మించారని తెలిపారు. జనసేన సిద్ధాంతాలను నమ్మి పార్టీలో చేరిన తర్వాత ఇప్పుడు మాట మార్చడం ఎందుకని ప్రశ్నించారు.

"నాపై నమ్మకంతో పార్టీలోకి ఆహ్వానించినప్పుడు ఒక మాట.. ఇప్పుడు మరో మాట ఎందుకు?" అంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు.

మేయర్ పదవిపై ఏకపక్షంగా నిర్ణయం తీసుకునే బదులు ముందుగా ఎంపీతో, అనంతరం పార్టీ అధిష్టానంతో చర్చించాలని డిమాండ్ చేశారు. తనకు రాజకీయ అనుభవంతో పాటు మున్సిపాలిటీ వ్యవహారాలపై పూర్తి అవగాహన ఉందని, ప్రజల్లో తనకు ఆదరణ ఉందని పేర్కొన్నారు.మేయర్ పదవి కోసం కొంతమంది సంతకాలు చేశారనే కారణంతోనే నిర్ణయం ఖరారైపోయిందా? లేక ఇంకా అందరి అభిప్రాయాలు తీసుకుంటారా?

ఇదే ఇప్పుడు మచిలీపట్నం జనసేనలో ప్రధాన ప్రశ్నగా మారింది.మేయర్ పదవిపై పార్టీలోనే భిన్నాభిప్రాయాలు బయటపడటంతో.. అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది.

## వరలక్ష్మీ వ్రతం శుభాకాంక్షలు!

**లింగం నాగేశ్వరరావు, పెడన నియోజకవర్గం**




**పెడన ఆగస్టు 21(మీ వార్త ప్రతినిధి)** భక్తిప్రపత్తులతో వరలక్ష్మీ వ్రతం నోచుకుంటున్న మహిళామణులకు, వారి కుటుంబాలకు ఆ మహాలక్ష్మి కటాక్షంతో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలగాలని మనసారా ఆకాంక్షిస్తూ.. ఆ శ్రీ మహాలక్ష్మి అమ్మవారి కృపాకటాక్షాలు మీ ఇంటిల్లిపాదిపై ఎల్లప్పుడూ ఉండాలని.. మీ కుటుంబంలో సిరిసంపదలు, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ... వరలక్ష్మీ వ్రతం శుభాకాంక్షలు! లింగం నాగేశ్వరరావు, పెడన నియోజకవర్గం

## గీత దాటితే మోతే..?

**-మొదటిపేజీ తరువాయి**

తెలంగాణా కాంగ్రెస్‌లో పరిణామాలు కూడా ఆ ఇజాన్నే ఎస్టాబ్లిష్ చేస్తున్నాయా? గాంధీభవన్‌లో ఆ చప్పుళ్లను చల్లార్చడానికి పీసీసీ దగ్గర కొత్త మంత్రం ఏదైనా ఉందా? చూద్దాం.. 'నా కూతురి కామెంట్లు పూర్తిగా ఆమె వ్యక్తిగతం. ఒకరి అభిప్రాయాలకు మరొకరు బాధ్యత వహించాలంటే, అది సహజ న్యాయ స్ఫూర్తికి విరుద్ధం కాదా? అయినా, పార్టీ నాయకత్వంపై నాకు పూర్తి గౌరవం ఉంది, దయచేసి నోటీసును ఉపసంహరించుకోండి.. ఇట్లు మీ విధేయురాలు!' కూతురు సుష్మిత చేసిన కామెంట్లపై మంత్రి కొండా సురేఖ క్రమశిక్షణా కమిటీకి రాసిచ్చిన సంజాయిషీ సారాంశం ఇది. సుతిమెత్తగా వెన్న రాసినట్టే ఉంది తప్ప, ఒక ఫైర్‌బ్రాండ్ లీడర్ నుంచి వచ్చిన రియాక్షన్‌లా లేదు. ఎందుకంటే, 'అయితే ఏంటి' అనే స్టైల్‌లో తిరగబడే వాయిస్ కొండా సురేఖది. ఒక్క ఓరుగల్లు జిల్లాలోనే కాదు, స్టేట్‌వైడ్ ఫైర్‌బ్రాండ్‌గా పేరున్న కొండా ఫ్యామిలీ.. డిసిప్లినరీ కమిటీ ఎదుట చాలాసార్లు నిలబడాల్సి వచ్చింది. కానీ, ఇలా స్లో అండ్ స్టడీ నేచర్‌ని ఎప్పుడూ చూసింది లేదు. అందుకే, సుష్మిత ఎపిసోడ్‌లో కొండా నుంచి వచ్చిన రియాక్షన్‌పై పార్టీ లోపలా బైటా పెద్ద చర్చే జరుగుతోంది. మీరు మారిపోయారు సార్.. అని అదేదో సినిమాలో డైలాగుని గుర్తు చేసుకుంటున్నారు లీడర్లు. కొండా సురేఖ నిజంగానే మారిపోయారా లేక మారిపోవాల్సి వచ్చిందా? నాటోన్లీ కొండా కుటుంబం, తెలంగాణ కాంగ్రెస్ మొత్తమ్మీద ఏదో మార్పయితే కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ఎందుకు? రెబల్స్ విషయంలో గాంధీభవన్‌లో ఏదైనా కొత్త ఫార్ములా వర్కవుట్ చేస్తోందా? ఇది తిరుగుబాటుకే తిరుగుబాటు. అసమ్మతిపైకే పోటెత్తిన అసమ్మతి. అవును, మైనస్ ఇంటూ మైనస్ ప్లస్ ఐనట్టు కొత్తరకం మేథమేటిక్స్...

## గత రికార్డులు బ్రేక్

**-మొదటిపేజీ తరువాయి**

బిడ్డింగ్ ప్రారంభమైంది. కనీసం కోటి రూపాయలు అధికంగా బిడ్డింగ్ వేయాల్సి ఉండటంతో పలు సంస్థలు పోటీపడి మరి బిడ్డింగ్ దాఖలు చేశాయి. చివరికి ఎంఎస్?ఎన్? రియాల్టీ కంపెనీ రూ.264 కోట్లు అధికంగా బిడ్డింగ్ దాఖలు చేయడంతో ఆ కంపెనీని టీజీఐఐసీ అధికారులు ఎంపిక చేశారు. దీంతో టీజీఐఐసీకి రూ.1381 కోట్లు ఆదాయం సమకూరినట్లయింది. ఐటీ కారిడార్ కావడంతో ఆ ప్రాంతంలో భూమికి ఎంతో విలువ ఉంది. ఇప్పటికే పలు బహుళ అంతస్థుల భవనాల్లో అంతర్జాతీయ కంపెనీల కార్యాలయాలు కొనసాగుతున్నాయి. జీసీసీ, ఐటీ కంపెనీలు, ఇతర కార్పొరేట్ కార్యాలయాలు పెట్టుబడులకు ముందుకు వస్తున్నాయి.

**ఇక్కడ భూములకు భారీ డిమాండ్‌కు కారణమిదే**

రాయదుర్గం ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలుండటంతో బహుళజాతి కంపెనీలు కార్యాలయాల ఏర్పాటు కోసం లీజు, లేదా అద్దెకు తీసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నాయి. బెంగళూరు, పుణె, ముంబయి, ఢిల్లీతో పోలిస్తే కాస్ట్ ఆఫ్ లివింగ్ తక్కువగా ఉండటం, మానవ వనరుల లభ్యత ఎక్కువగా ఉండటంతో జీసీసీలు, డేటా సెంటర్లు ఏర్పాటవుతున్నాయి. దీంతో స్థిరాస్తి సంస్థలు విశాలమైన స్థలాలు కొనుగోలు చేసి భారీ ఆకాశహర్మ్యాలను నిర్మించి లీజుకు ఇస్తున్నాయి. టీజీఐఐసీ వేలం వేసే భూములకు సంబంధించి వివాదాలు ఉండవనే ఉద్దేశంతో స్థిరాస్తి సంస్థలు విలువైన భూములను దక్కించుకోవడానికి పోటీ పడుతున్నాయి. దీంతో ఎకరం ధర గత రికార్డు బద్దలుకొట్టి రూ.264 కోట్ల పలికింది.

## నాసిక్, సూరత్ తర్వాత రంగారెడ్డి..

**హైదరాబాద్ :** ఆర్థికంగా వేగంగా ఎదుగుతున్న ప్రాంతాల్లో తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాకు చోటు దక్కింది. జైపుర్, నాసిక్, సూరత్, ముర్షిదాబాద్‌తో పాటు రంగారెడ్డి తన ఆర్థిక ప్రాధాన్యాన్ని పెంచుకుంటున్నట్లు 'డన్ అండ్ బ్రాడ్‌స్ట్రీట్' తాజా నివేదిక వెల్లడించింది. దేశ ఆర్థిక వృద్ధి ఇక సంప్రదాయ మెట్రో నగరాలకే పరిమితం కాకుండా కొత్త ప్రాంతాలకు విస్తరిస్తోందని తెలిపింది.'డన్ అండ్ బ్రాడ్‌స్ట్రీట్ సిటీ వైటాలిటీ ఇండెక్స్' ప్రకారం దేశంలో అత్యంత ఆర్థికంగా కీలకమైన మెట్రో నగరంగా పుణె నిలిచింది. ఐటీ సేవలు, అధునాతన తయారీ, ఆటోమొబైల్, విద్య, ఆవిష్కరణ ఆధారిత కార్యకలాపాలు పుణెకు కలిసొచ్చాయి. అహ్మదాబాద్ రెండో స్థానంలో నిలిచింది. మెట్రో నగరాల్లో ఆర్థిక వృద్ధి వేగం విషయంలో కోల్‌కతా ముందుంది.ఏప్రిల్-జూన్

## ఖమ్మం పట్టణంలో సంజీవరెడ్డి భవన్ నందు కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశం.



**తల్లాడ మీ వార్త ప్రతినిధి.** 21.8.2026 ఈ కార్యక్రమానికి హాజరైన వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాపా. సుధాకర్ గారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ గారి అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశానికి వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ గారు హాజరై ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలు, రాబోయే కార్యక్రమాలు, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం వంటి పలు అంశాలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చర్చించారు.దీకాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ సూచించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని ఈ కార్యక్రమం ద్వారా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల వారందరూ పాల్గొనడం జరిగింది.

## పొగాకు బేరన్ లైసెన్స్ కు 20 క్వింటాళ్లే రైతులు పొగాకు పండించాలి ..

**-ఆక్షన్ సూపరింటెంట్ గ్రేస్ మార్గరెట్**



**జీలుగుమిల్లి, (మీ వార్త ప్రతినిధి)** పొగాకు బేరన్ లైసెన్స్ కలిగిన ప్రతి రైతు రెండు ఎకరాల్లో పొగాకు పంట వేయాలని 20 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయడం జరుగుతుందని జంగారెడ్డిగూడెం ఆక్షన్ సూపరిండెంట్ గ్రేస్ మార్గరెట్ తెలిపారు. శుక్రవారం జీలుగుమిల్లిలోని గన్నమని బాలరాజు కాంప్లెక్స్ వద్ద జంగారెడ్డిగూడెం ఆక్షన్ పరిధిలోని పొగాకు రైతులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రేస్ మార్గరేట్ మాట్లాడుతూ వచ్చే సీజన్లో పొగాకు పంటకు బేరన్ లైసెన్స్ కు 20 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. అదనంగా పండిస్తే 100కు 30 రూపాయలు కటింగ్ చేయడం జరుగుతుందని వివరించారు. అలాగే మగాని భూముల్లో పంట వేయవద్దని సూచించారు.రైతులు లైసెన్స్ లేకుండా బేరన్ లు నిర్మించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పొగాకు రైతులు పంట తగ్గించి ఇతర పంటలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రస్తుతం మార్కెట్లో పొగాకు పంట రేటు అందరికీ తెలిసిన విషయమే కాబట్టి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని సూచించారు. ప్రతి రైతు బోర్డు సూచించిన నియమ నిబంధనలకు కట్టుబడి పొగాకు పంటను సాగు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు సుంకవల్లి సాయికృష్ణ, గూడపాటి పుల్లయ్య, కక్కిరాల అప్పారావు, కోలా ధర్మరాజు, అమ్మజూరి సత్యనారాయణ, గారపాటి శ్రీనివాస్, వెలగల అజయ్, ఉప్పలపాటి తాతారావు, ఎలమాటి నరసింహారావు, ఉండవల్లి రామకృష్ణ. నారగాని గంగరాజు, నందికోల వీర్రాజు, ఫీల్డ్ అసిస్టెంట్స్ మంజునాథ, రామచంద్ర, రమేష్. రైతులు పాల్గొన్నారు..

## వీఆర్వో సత్యనారాయణ మృతి



**ముమ్మిడివరం ఆగస్టు 21 (మీ వార్త విలేఖరి )** ముమ్మిడివరం గొల్లల వీధి సచివాలయం వీఆర్వో కేఎం సత్యనారాయణ (56) శుక్రవారం మృతి చెందారు. ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ఆయనను ముమ్మిడివరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయనకు భార్య దేవి, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయనది పిఠాపురం మండలం చేబ్రోలు గ్రామం ఆయన భౌతికకాయాన్ని ముమ్మిడివరం తహసీల్దార్ టీ సుభాష్, డిప్యూటీ తహసిల్దార్ ఆర్ ఐ శ్రీనివాస్ లతో పాటు తాసిల్దార్ కార్యాలయం వారి కార్యాలయ సిబ్బంది వీఆర్వోలు రెడ్డి సుబ్రమణ్యం కనకాల వెంకటరావు రావి వెంకటేశ్వరరావు గిడ్డి వెంకటేశ్వరరావు లంక ప్రసాద్ మోహన్ రావు ఓం నమశ్శివాయ రమణాతి భాస్కరరావు విలేజ్ సర్వేయర్ సవరపు తేజ లతోపాటు పలువురు వీఆర్వో కే యం సత్యనారాయణ భౌతిక గాయాన్ని సందర్శించి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు

## బాడీ బిల్డింగ్ పేరిట ఇంజెక్షన్ల అక్రమ దందా.. నలుగురి అరెస్ట్..

**హైదరాబాద్ :** నగరంలో బాడీ బిల్డింగ్ పేరిట మెఫెంటర్‌మైన్ సల్ఫేట్ ఇంజెక్షన్లను అక్రమంగా విక్రయిస్తున్న ముఠా గుట్టురట్టైంది. టాస్క్‌ఫోర్స్ గోల్కొండ జోన్, గోషామహల్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. వీరిలో ఇద్దరు ఇంజెక్షన్ల సప్లయర్లు, మరో ఇద్దరు వినియోగదారులు ఉన్నారు. నిందితుల నుంచి రూ.1.85 లక్షల విలువైన 50 మెఫెంటర్‌మైన్ సల్ఫేట్ వాయిల్స్‌తో పాటు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒక్కో వాయల్‌ను రూ.160కు కొనుగోలు చేసి, దాదాపు రూ.900కు విక్రయిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ప్రధాన నిందితుడు ఉత్తర్‌ప్రదేశ్‌లోని మీరట్ నుంచి వాట్సాప్ ద్వారా ఇంజెక్షన్లను ఆర్డర్ చేసి, షాడోఫ్యాక్స్ కొరియర్ ద్వారా హైదరాబాద్‌కు తెప్పిస్తున్నట్లు గుర్తించారు.జిమ్‌లో పరిచయమైన ఇద్దరు యువకులు.. మొదట కండరాల పెంపు కోసం ఈ ఇంజెక్షన్లను వినియోగించినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం వాటి అక్రమ విక్రయాలపై దృష్టి సారించి గోషామహల్ ప్రాంతంలో కస్టమర్లకు విక్రయాలు సాగించినట్లు వెల్లడించారు. ఎంజే బ్రిడ్జి, భోలక్ష్మి మాత ఆలయం సమీపంలో కస్టమర్లకు ఇంజెక్షన్లు విక్రయిస్తున్న సమయంలో పోలీసులు దాడి చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ అక్రమ దందా వెనుక మరెవరైనా ఉన్నారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## పరమహంస సద్గురు ఫూలాజీ బాబా 101వ జయంతిని ఘనంగా నిర్వహించాలి

**భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలి:**

**ఎమ్మెల్యే కోవా లక్ష్మి**

**ఆసిఫాబాద్, ఆగస్టు 21:** కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం పట్నాపూర్‌లో నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ పరమహంస సద్గురు ఫూలాజీ బాబా 101వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని గిరిజన సంక్షేమ శాఖ

## జర్నలిస్ట్ రమణ కు ఘన సత్కారం



**పెడన ఆగస్టు 19:(మీ వార్త ప్రతినిధి)** 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకుని కృష్ణాజిల్లా కేంద్రం మచిలీపట్నంలో బుధవారం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(పెన్ యూనియన్)ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పెడన పట్టణానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ , జర్నలిస్ట్ పీవీ రమణ ను సన్మానించారు. యూనియన్ రాష్ట్ర సంఘ అధ్యక్షుడు బడే ప్రభాకర్ నేతృత్వంలో నగరంలోని ఒక సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథి భారత రైల్వే సంస్థ ఇర్కాన్ (ఢిల్లీ) అదనపు జనరల్ మేనేజర్ మరియు ఢిల్లీ తెలుగు అసోసియేషన్ ఉపాధ్యక్షులు మెండు చక్రపాణి, చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఫోటోగ్రఫీ రంగంలో సుదీర్ఘ సేవలకు అభినందనలు తెలిపారు. విద్యావేత్త కొండవీటి ఈశ్వరరావు, వైద్యశాఖ ఈఈ మెండు లింగయ్య నాయుడు, సీనియర్ జర్నలిస్ట్ "పెన్ " వర్కింగ్ ప్రెసిడెంట్ సింహాద్రి కృష్ణ ప్రసాద్, ప్రముఖ న్యాయవాదులు,సోడిశెట్టి బాలాజీ రావు,ఎం. దుర్గాప్రసాద్, బడే జీవన్, తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో 35 మంది అభ్యర్థులు ఎంపిక



**అమలాపురం ఆగస్టు 19 మీవార్త ప్రతినిధి**

జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో మిరియం డిగ్రీ కాలేజీ అమలాపురం లో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చింది.ఈ జాబ్ మేళా కి 35 మంది అభ్యర్థులు వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు.జాబ్ మేళాను డి.ఈ.ఎస్.ఓ.ఆర్ వహీదా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించటమే ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాలను అభివృద్ధి పరచుకోవాలని తెలిపారు.10 కంపెనీలు పాల్గొన్న ఈ జాబ్ మేళాకు 92 మంది అభ్యర్థులు హాజరు కాగా, పలు కంపెనీలకు 35 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయిమెంట్ ఢ స్కిల్ ఆఫీసర్ ఆర్. వహీదా,ప్రిన్సిపాల్ యన్.తమ్మేశ్వరరావు,జిల్లా నైపుణ్యభివృద్ధి అధికారి ఓ.నాగబాబు,కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.స్వామినాయుడు యన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ కె. శ్రీహరిబాబు,పి. కన్యాకుమారి,జె. నాగేశ్వరరావు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ప్రభుత్వానికి ధన్యవాదాలు

**పడవల మోహన్ త్రినాథ్**

**ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి**



గూడూరు ఆగస్టు 19(మీ వార్త ప్రతినిధి) స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు

స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే నిర్ణయం తీసుకున్న ప్రభుత్వానికి ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి పడవల మోహన్ త్రినాథ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా బీసీలకు రాజకీయంగా మరింత ప్రాతినిధ్యం లభించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో బీసీ వర్గాల నాయకత్వానికి కొత్త అవకాశాలు ఏర్పడతాయని ఆయన అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడం సామాజిక న్యాయ సాధనలో ఒక ముఖ్యమైన ముందడుగు అని పేర్కొన్నారు. బీసీల అభ్యున్నతికి ప్రభుత్వం మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం వంటి రంగాల్లో బీసీలకు మరిన్ని అవకాశాలు కల్పించాలని పడవల మోహన్ త్రినాథ్ కోరారు. బీసీల సంక్షేమం కోసం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయానికి ప్రభుత్వం మరియు సంబంధిత ప్రజాప్రతినిధులకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. పడవల మోహన్ త్రినాథ్ ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి

## అనారోగ్యంతో మృతిలిచెందిన వ్యక్తికి కాగిత ఆర్థిక సాయం

**దావోజిపాలెం గ్రామానికి చెందిన కటికల యాకోబు అనారోగ్యంతోమృతి**

**పి ఏ సి ఎస్ అధ్యక్షులు కాగిత నాగేశ్వరరావు సహాయం**



**పెడన ఆగస్టు 19(మీ వార్త ప్రతినిధి)** కృష్ణాజిల్లా పెడన మండలం దావోజిపాలెం గ్రామానికి చెందిన కటికల యాకోబు 65 సం"గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఉంటూ మంగళవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న దావోజీపాలెం పి ఏ సి ఎస్ అధ్యక్షులు కాగిత నాగేశ్వరరావు రూ 5000/- వేలు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు

## గ్రంధాలయాన్ని సందర్శించిన చైర్మెన్ జుత్తుగ నాగరాజు

**లింగపాలెం, ఆగస్టు 29 ( మీ వార్త విలేఖరి )** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ జుత్తుగ నాగరాజు లింగపాలెం లో ఉన్న గ్రంథాలయాన్ని బుధవారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో లింగపాలెం మండల జనసేన కార్యదర్శి వీర మహిళా సాయిల జ్యోతి , పొదిలి మహేష్, పంతం శ్రీను , పికా ఆది సికాకొల్లు వెంగళరావు మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై హర్షం వ్యక్తం చేసిన మండల బీసీ సెల్ అధ్యక్షుడు తోట బాలు..

జీలుగుమిల్లి(.. మీ వార్త ప్రతినిధి) స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం క్యాబ్ నెట్ లో ఆమోదం తెలపడం హర్షణీయమని జీలుగుమిల్లి మండల బీసీ సెల్ అధ్యక్షుడు తోట బాలు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. విద్యాశాఖమంత్రి నారా లోకేష్. ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ యాదవ్. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం బీసీల సంక్షేమం రాజకీయ సాధికారతకు కట్టుబడి

# దేశభక్తి -- దైవభక్తికి ప్రతీకగా చిలకలపూడి లోవెంకటేశ్వరస్వామి ఆలయంలో రుద్రార్చన, సిందూరార్చన

**చిలకలపూడి, ఆగస్టు 21,(మీ వార్త ప్రతినిధి)** విశ్వ హిందూ పరిషత్ కృష్ణ జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి 7 గంటలకు చిలకలపూడి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో రుద్రార్చన, సిందూరార్చన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 79 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దైవభక్తితో పాటు దేశభక్తిని పెంపొందించుకోవాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. దైవభక్తి మనిషికి ఆత్మబలాన్ని ఇస్తే, దేశభక్తి సమాజం పట్ల బాధ్యతను పెంచుతుంది. భారతీయ సంస్కృతిలో ఈ రెండూ పరస్పర విరుద్ధమైనవి కాకుండా ఒకదానిని మరొకటి బలపరిచే విలువలుగా భావించబడతాయి. దేవాలయాలు కేవలం పూజా కేంద్రాలు మాత్రమే కాకుండా, ధర్మం, సేవ, సామాజిక ఐక్యత, దేశభక్తి వంటి విలువలను ప్రజల్లో పెంపొందించే కేంద్రాలుగా కూడా ఉండాలని కార్యక్రమ నిర్వాహకులు పేర్కొన్నారు. రుద్రార్చన, సిందూరార్చన ద్వారా భక్తులు భగవంతుని స్మరించుకుంటూ, దేశం సుభిక్షంగా ఉండాలని, ప్రజలకు శాంతి, సౌభ్రాతృత్వం, ఆరోగ్యం, ఐక్యత కలగాలని ప్రార్థించారు. "దైవభక్తి నుంచి దేశభక్తి, దేశభక్తి నుంచి సమాజ సేవ" అనే భావనతో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను గుర్తించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ కూనపురెడ్డి శ్రీనివాసరావు, శ్రీ ఘంటా సురేష్, శ్రీ దూళిపాక రాము, శ్రీ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, శ్రీ హరికృష్ణ, శ్రీమతి లంకిశెట్టి నీరజ, శ్రీమతి నూకల రమాదేవి, శ్రీమతి చాలమలశెట్టి ఉమాదేవి, శ్రీమతి చాలమలశెట్టి శ్యామల, శ్రీ ప్రసన్నాంజనేయులు, శ్రీమతి సుభాషిణి, ఆలయ పూజారి తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు, ఆలయ పూజారికి, భక్తులకు విశ్వ హిందూ పరిషత్ కృష్ణ జిల్లా అధ్యక్షులు డా. బూరగడ్డ శ్రీనాథ్ మరియు జిల్లా ప్రభారి పి.వి.ఎస్. నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. దైవారాధనతో పాటు దేశమాతను స్మరించుకోవడం ద్వారా భక్తి, దేశభక్తి, సామాజిక ఐక్యత మరింత బలపడతాయని వారు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలోని వివిధ వర్గాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, పరస్పర సౌభ్రాతృత్వాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు.

# కూటమి పాలన లో అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకోని వెళ్ళండి

టీడీపీ ఇంచార్జి గొల్లపల్లి అమూల్య

రాజోలు, ఆగస్టు 21(మీ (వార్త విలేఖరి )

నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కేడర్ విత్ లీడర్" కార్యక్రమం శుక్రవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, రాజోలు టిడిపి ఇన్చార్జ్ శ్రీమతి గొల్లపల్లి అమూల్య ఆధ్వర్యంలో మేరకు టీడీపీ నాయకులు శివకోటి గ్రామంలోని పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతివారం ఇలా కేడర్ విత్ లీడర్ కార్యక్రమం నిర్వహించుకోవడం పార్టీలో ఉన్న సమస్యలను వివిధ గ్రామాలలో ఉన్న సమస్యలను చర్చించుకోవడానికి ఇదొక మంచి అవకాశంగా నేను భావిస్తున్నానని అన్నారు.
ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం లో కేంద్ర సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో నేడు పోలవరం ప్రాజెక్ట్, అమరావతి రాజధాని నిర్మించడం తో పాటు యువత కు విద్య, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టమని ఆమె పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి వెన్నుముక అని చెప్పబడే బీసీ సామాజిక వర్గాలైన మత్స్యకార సామాజిక వర్గానికి గాని చేనేతలకు గానీ వారిని వారు అభివృద్ధి చేసుకోవడానికి చేయూత అందించాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలబడుతుందని, స్థానిక సంస్థలలో బీసీ సామాజిక వర్గానికి తిరిగి 34% రిజర్వేషన్లు ఉండొద్దనించడం నాలుగు దశాబ్దాల ఆత్మీయ బంధంతో బీసీ లకు సామాజిక రాజకీయ ఆర్థిక ప్రగతికి బాటలు వేసిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కూటమి నేతల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.



ఇటీవల రాజోలు నియోజకవర్గం మామిడికుదురు మండలం గెద్దాడ గ్రామానికి చెందిన గెద్దాడ వీర వెంకట సత్యనారాయణ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా చికిత్స చేయించుకోవడానికి ?5,50,000/- రూపాయలు సీఎం సహాయ నిధి నుండి అందజేశారు.రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆపన్న హస్తం అందిస్తుందని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను "రెండేళ్ల నమ్మకం" అభివృద్ధి -సంక్షేమం పేరుతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టి నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచార కార్యక్రమం ద్వారా నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని. ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ఇంకా వేగవంతం చేయాలని ఈ కార్యక్రమాలలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని త్వరితగతిన పూర్తి చేసి రాష్ట్రంలోనే రాజోలు నియోజకవర్గం ఉన్నత స్థానంలో ఉంచడానికి మనమందరం కృషి చేద్దామని ఆమె విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా రాజోలు నియోజకవర్గం లోని 10 క్లస్టర్లలో మొట్టమొదటిగా ఈ డోర్ టు డోర్ కార్యక్రమాన్ని మలికిపురం మండలానికి సంబంధించిన క్లస్టర్ 6 లో 100% పూర్తి చేయడం జరిగిందని దానికి కృషిచేసిన క్లస్టర్ ఇన్చార్జ్ శ్రీమతి మంగిన భూదేవి గారిని వారికి సహకరించిన పార్టీ నాయకులు కార్యకర్తలను అమూల్య అభినందించారు.
ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్, లంకే శ్రీనివాసరావు, మండలం పార్టీ అధ్యక్షులు అనుచూరి సునీత రామ పురుషోత్తం, బోనం సత్య నాగేశ్వరరావు' బాబు, అడబాల సాయిబాబా, తాడి సత్యనారాయణ, కసుకుర్తి త్రినాధ స్వామి, ఆరుమిల్లి భాను, విత్తనాల జానకిరామ్, గోనిపాటి రాజు, పప్పుల రమేష్, స్థానిక గ్రామశాఖ అధ్యక్షులు కడలి ఏడుకొండలు, పోతురాజు కృష్ణ, కాంద్రేగుల రామకృష్ణ, నల్లా పరంకుశరావు, కట్టా సూరిబాబు, కొత్తపల్లి లక్ష్మి, కడలి దుర్గా పద్మావతి, కటికిరెడ్డి సత్యనారాయణ మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు వివిధ గ్రామాల గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు పార్టీ పదవులలో ఉన్న అనేకమంది తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## తిశక్తి ఆలయంలో ఘనంగా సామూహిక కుంకుమార్చన

**మెట్ పల్లి** శ్రావనమాస శుక్రవారం రోజున స్థానిక త్రిశక్తి ఆలయంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి, దుర్గామాత, సరస్వతీ త్రిశక్తి అమ్మవార్లకు ఉదయం పంచామృతాలతో అభిషేకం చేసి, విశేషపూజలు నిర్వహించారు. తదనంతరం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని త్రిశక్తి అమ్మవార్లకు కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తదుపరి అర్చకులు భక్తజనులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ధ్యావన పెల్లి రాజారాం,ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బీఆర్ఎస్ నాయకుని పై జరిగిన దాడి అబద్ధం

**ములుగు** మాజీ ఆత్మచైర్మన్ చక్రపాణి పై బుధవారం జరిగిన దాడి పూర్తి అవాస్తావమని,సంఘటన జరిగిన సమయం లో కరీంనగర్ లో ఉన్నామని టేకులగూడెం క్వారీ నిర్వాహకులు ప్రవీణ్ రెడ్డి, విక్రమ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఐటీడిఏ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఇసుక క్వారీ లావాదేవీలా విషయంలో 20 లక్షలు ఇవ్వాల్సి ఉండగా క్వారీ నిర్వాహకులు ఇస్తామని తెలిపిన క్వారి కి వచ్చిన బిల్ మొత్తం స్వాహా చేసే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీకి పైడాకుల అశోక్ మరియు లచుపటేల్ కు ఎలాంటి సంబంధం లేదన్నారు.ఈ విషయం పై మాకు ఎలాంటి సమందం లేదని ములుగు ఎస్పీ కి పిర్యాదు చేశామని, నిజానిర్ధారణ చేయాలనీ కోరామన్నారు.బీఆర్ఎస్ నేత వై.సతీష్ రెడ్డీ అండతో మా స్వంత,గత విబేధాలతో కాంగ్రెస్ పార్టీకి అంటగడుతున్నారు అని మండి పడ్డారు .కాంగ్రెస్ పార్టీకి మాకు ఎలాంటి సంబంధం లేదని క్వారి నిర్వాహకులు విక్రమ్ రెడ్డీ, ప్రవీణ్ రెడ్డి తెలిపారు.

## ఎంపీ అవినాష్‌రెడ్డి నివాసంలో ఈడీ సోదాలు

-మొదటిపేజీ తరువాయి

భారీగా నగదు అక్రమ మార్పిడి, మనీ లాండరింగ్ జరిగినట్లు స్పష్టమవడంతో ఈ సొమ్మును నిందితులకు ఎవరిచ్చారు? దీని వెనుక ఎవరున్నారు? ఇంత మొత్తం ఎక్కడినుంచి వచ్చింది? అనే కోణాల్లో హైదరాబాద్‌లోని జోనల్ ఈడీ అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. 5 బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో 7 చోట్ల సోదాలు చేశారు.

**దస్తగిరి ఇంట్లోనూ తనిఖీలు:**

ఎంపీ అవినాశ్‌రెడ్డికి చెందిన హైదరాబాద్ కోకాపేటలోని ఓపెన్ స్కైస్‌లోని నివాసంతో పాటు పులివెందులలోని ఆయన ఇంట్లోనూ అధికారులు సోదాలు చేశారు. పులివెందులలో ఇంటికి తాళం వేసి ఉండటంతో కొద్దిసేపు బయటే వేచి ఉన్నారు. కాసేపటికి అవినాశ్‌రెడ్డి చిన్నాన్న మనోహర్‌రెడ్డిని పిలిపించి తాళం తెరిపించారు. హత్య కేసులో కీలక నిందితులు సునీల్ యాదవ్, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి నివాసాల్లోనూ సోదాలు చేశారు. తొండూరు మండలం టి. తుమ్మలపల్లిలో ఉంటున్న మరో నిందితుడు ఎర్ర గంగిరెడ్డి, అప్రూవర్‌గా మారిన దస్తగిరి ఇంట్లోనూ తనిఖీలు చేశారు.
శివశంకర్‌రెడ్డి కుమారుడు డాక్టర్ చైతన్య రెడ్డిని ఈడీ అధికారులు కడప నుంచి పిలిపించారు. శివశంకర్‌రెడ్డి నివాసంలో అతన్ని విచారించారు. 2023 నవంబర్‌లో వైద్య శిబిరం ఏర్పాటు పేరిట కడప జైలుకు వెళ్లిన చైతన్యరెడ్డి అక్కడ రిమాండ్ ఖైదీగా ఉన్న దస్తగిరిని బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో చైతన్యరెడ్డిని విచారించినట్లు తెలుస్తోంది. సోదాల్లో అవినాశ్ రెడ్డి నివాసం నుంచి లెక్కతేలని 24 లక్షల రూపాయల నగదు, 2 బ్యాంక్ లాకర్ల తాళాలు, కీలక డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు ప్రకటించారు. హత్యకు సంబంధించిన 40 కోట్ల సుపారీపై దృష్టి సారించినట్లు వెల్లడించారు.

## ఈ నెల 29 నుంచి సీడ్ యాక్సెస్ రహదారి మూడో దశ పనులు

-మొదటిపేజీ తరువాయి

విజయవంతంగా జరిగిందని చెప్పారు. రాజధాని నిర్మాణంలో భాగంగా ప్రస్తుతం ఇన్నర్ రింగ్ రోడ్డు, రైల్వే లైన్ నిర్మాణంపై దృష్టి సారించామని.. ఆ తర్వాత విమానాశ్రయం నిర్మాణంపై నిర్ణయం తీసుకుంటామని మంత్రి చెప్పారు. ఇకపై ప్రతినెలా ఒక్కో టవర్ నిర్మాణం పూర్తి చేస్తామని వెల్లడించారు. రైతుల ప్లాట్ల అభివృద్ధి కోసం ఈనెల 27న టెండర్లు ఓపెన్ చేస్తున్నామని, ఆ తర్వాత వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు.

## ఏపీ మున్సిపాలిటీల సమూల ప్రక్షాళన

-మొదటిపేజీ తరువాయి

ఉత్తర్వులు జారీ చేసింది. మున్సిపాలిటీల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతిలో ముందుకెళ్తోంది. మంజూరైన రూ.7,469.46 కోట్లలో రూ.5,500 కోట్లు మూలధన పనులకు, మిగతా రూ.1,969.46 కోట్లు పదేళ్ల వడ్డీ చెల్లింపుల కోసం కేటాయించారు. ఈ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 4,388 కి.మీ మేర రోడ్ల నిర్మాణం, 541 పార్కులు, 1,186 కి.మీ సెంట్రల్ మీడియన్లు, 20,340 వీధి దీపాలు ఏర్పాటు చేయనున్నారు. ప్రాజెక్టు వ్యయంలో 40 శాతం అంటే రూ.2,200 కోట్లు, ప్రభుత్వం ఎల్ఆర్ఎస్/బీపీఎస్ నిధుల ద్వారా ముందుగా చెల్లిస్తుంది.

**పదేళ్ల పాటు నిర్వహణ**

మిగతా 60 శాతం అంటే రూ.3,300 కోట్లు గుత్తేదారు సంస్థ భరిస్తుంది. పనులు పూర్తయిన

## శాసనమండలి సభ్యులుగా ఎమ్ ఎల్ సి గా ప్రమాణ స్వీకారం చేసిన వర్ల రామయ్య



కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యర్శి గోపు సత్యనారాయణ

**పామర్రు ఆగస్టు 21(మీ వార్త ప్రతినిధి)** శాసనమండలి సభ్యులుగా ఎమ్ ఎల్ సి గా ప్రమాణ స్వీకారం చేసిన వర్ల రామయ్య గారిని మంగళగిరి తెలుగుదేశం పార్టీ ఆఫీసులో కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ , మరియు గూడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోపి నాగబాబు, టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్ , మరియు శీలం పవన్ కళ్యాణ్ కలిసారు.

90% వైకల్యం ఉన్నా అందని పింఛన్..

- అధికారుల చుట్టూ నాలుగేళ్లుగా వికలాంగ వితంతువు ప్రదక్షిణలు!

- జీసీసీ చైర్మన్‌కు వాజంగి మహిళ వినతి!

అనంతగిరి, ప్రభ న్యూస్,ఆగస్టు 21 ( మీ వార్త )

ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా తనకు రావాల్సిన పింఛన్ మంజూరు కావడం లేదని అనంతగిరి మండలం పినకోట పంచాయతీ వాజంగి గ్రామానికి చెందిన గెమ్మెల జమ్మలమ్మ (44) అనే మహిళ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం మండలంలో తెలుగుదేశం పార్టీ చేపట్టిన డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంలో జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జమ్మలమ్మ ఆయనను కలిసి తన దీన స్థితిని వివరిస్తూ వినతిపత్రం అందజేశారు.తన భర్త గెమ్మెల బాలన్న నాలుగు సంవత్సరాల క్రితం మరణించారని జమ్మలమ్మ తెలిపారు.భర్త చనిపోయినప్పటి నుండి వితంతు పింఛన్ కోసం మండల పరిషత్ కార్యాలయాలు,గ్రామ సచివాలయాల చుట్టూ దరఖాస్తులు పట్టుకుని ప్రదక్షిణలు చేస్తున్నా నేటికీ ఫలితం లేదని కన్నీరుమున్నీరయ్యారు.

## 90 శాతం వైకల్యం ఉన్నా నిర్లక్ష్యమే:



మరోవైపు తాను శారీరక వైకల్యంతో బాధపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు.ప్రభుత్వం జారీ చేసిన సదరం సర్టిఫికెట్‌లో తనకు 90 శాతం వికలాంగత్వ పరిస్థితి ఉన్నట్లు స్పష్టంగా చూపిస్తున్నప్పటికీ,విభిన్న ప్రతిభావంతుల పింఛన్ కూడా మంజూరు కావడం లేదని వాపోయారు. ఇంతటి తీవ్ర వైకల్యం కళ్లముందు కనిపిస్తున్నా పింఛన్ ఇవ్వకపోవడం పూర్తిగా అధికారుల నిర్లక్ష్యమేనని ఆమె ఆరోపించారు.మానవత్వంతో స్పందించి తనకు తక్షణమే పింఛన్ అందేలా చూడాలని ఆమె జీసీసీ చైర్మన్‌ను వేడుకున్నారు. దీనిపై స్పందించిన కిడారి శ్రావణ్ కుమార్ బాధితురాలికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## కూటమి ప్రభుత్వ రెండేళ్ల అభివృద్ధి--సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

గోపు సత్యనారాయణ



**గూడూరు ఆగస్టు 21(మీ వార్త ప్రతినిధి)**పెడన నియోజకవర్గం, గూడూరు మండలం:కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న "కూటమి ప్రభుత్వం 2 ఏళ్ల అభివృద్ధి--సంక్షేమం" ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా పెడన నియోజకవర్గం గూడూరు మండలం క్లస్టర్--2లో కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ గారు ఇంటింటి పర్యటించారు.
ఈ సందర్భంగా ప్రజలను నేరుగా కలుసుకుని కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలు, గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి--సంక్షేమ ఫలాలను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజలకు వాస్తవాలను వివరించడమే ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని గోపు సత్యనారాయణ గారు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా పార్టీ శ్రేణులు ప్రజలతో మమేకమై పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల పార్టీ అధ్యక్షులు గోపి నాగబాబు ,కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు అన్నం హరి రామకృష్ణ,కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, , రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఎన్.ఏ. బేగ్, ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ బేతాళ స్వామి, టీడీపీ నాయకులు సూరిబాబు, గోరిపర్తి రాజబాబు, బచ్చుల రామాంజనేయులు, గోరిపర్తి బుచ్చిరాజు, శీలం పవన్ కళ్యాణ్(పండు )తదితరులు పాల్గొన్నారు.
కూటమి ప్రభుత్వం రెండేళ్ల అభివృద్ధి--సంక్షేమాన్ని ప్రతి ఇంటికీ చేరవేసేలా టీడీపీ శ్రేణులు విస్తృతంగా ఇంటింటి ప్రచారం కొనసాగిస్తున్నాయని నాయకులు తెలిపారు.

## బిజినెస్

### సెప్టెంబర్ 1 నుంచి పెరగనున్న టాటా కార్ల ధరలు.. ఏడాదిలో మూడోసారి పెంపు




టాటా కార్ల ధరల్ని పెంచబోతున్నట్లు టాటా మోటార్స్ సంస్థ ప్రకటించింది. సెప్టెంబర్ 1 నుంచి టాటా కార్ల ధరలు పెరగనున్నాయి. మోడల్, వేరియెంట్‌ను బట్టి గరిష్టంగా రూ.25,000 వరకు కార్ల ధరల పెంపు ఉండే అవకాశం ఉంది. ఈ విషయాన్ని సంస్థ శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. సెప్టెంబర్ 1 నుంచి తమ ప్యాసింజర్ వెహికల్స్ ధరలు పెరుగుతాయని వెల్లడించింది. యూనిఫాం ధరల పెరుగుదలని కంపెనీ ప్రకటించలేదు. అంటే, ఒక్కో వేరియెంట్‌పై ఒక్కో రకమైన పెంపు ఉండొచ్చు. టాటా మోటార్స్ సంస్థ ఈ ఏడాదిలో కార్ల ధరల్ని పెంచడం ఇది మూడోసారి. ఇంతకుముందు ఏప్రిల్ 1 నుంచి కార్ల ధరలు పెరగగా, ఆ తర్వాత జూలై 1 నుంచి మరోసారి ధరల పెంపును టాటా మోటార్స్ అమలు చేసింది. ఇప్పుడు సెప్టెంబర్ 1 నుంచి మూడోసారి ధరల్ని పెంచబోతుంది. ఏప్రిల్‌లో ఇంటర్నల్ కంబషన్ ఇంజిన్ (ఐసీఈ) వెహికల్స్ ధరల్ని 0.5 శాతం పెంచింది. పెట్రోల్, డీజిల్.. రెండు రకాల వాహనాలపై ధరల్ని పెంచింది. ఆ తర్వాత జూలై 1 నుంచి మరో 1.5 శాతం ధరల్ని పెంచింది. టాటా మోటార్స్‌తోపాటు ఇతర వాహన సంస్థలు కూడా తమ ధరల్ని పెంచుతున్నాయి. హ్యుందాయ్ మోటార్ ఇండియా సంస్థ కూడా ఈ ఏడాది మూడుసార్లు ధరలు పెంచింది. చివరగా గత బుధవారం ధరల పెంపుపై ప్రకటన చేసింది. ఆ తర్వాత మారుతి సుజుకి సంస్థ కూడా తమ కార్ల ధరల్ని ఇటీవలి కాలంలో పెంచింది. ధరల పెరుగుదల నేపథ్యంలో టాటా కార్స్ కొనాలనుకుంటున్న వినియోగదారులు సెప్టెంబర్ 1 కంటే ముందు.. అంటే, ఈ నెల చివరిలోపు కార్లు కొనుక్కోవడం మంచిది. పెరగబోయే ధరల భారం నుంచి అప్పుడే తప్పించుకోవచ్చు.

### సాగు భూమిలో భారీ విద్యుత్ ట్రాన్స్‌మిషన్ టవర్ ఏర్పాటు చేస్తే రైతులకు పరిహారం

చాలా చోట్లా భారీ విద్యుత్ టవర్లు చూసే ఉంటారు కదా. కొన్ని ప్రాంతాల్లో పొలాల్లో కూడా ఇలాంటి భారీ ఎత్తైన విద్యుత్ టవర్లు కనిపిస్తూ ఉంటాయి. రైతులు సాగు చేసే వ్యవసాయ భూమిలో వీటిని ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను కొనసాగిస్తారు. అయితే రైతుల పొలాల్లో ఇలాంటి భారీ విద్యుత్ ట్రాన్స్‌మిషన్ టవర్లు నిర్మించినప్పుడు రైతులకు పరిహారం చెల్లించే నిబంధనలు ఉన్నాయి. అయితే ఇది సాధారణంగా నెలనెలా అద్దె రూపంలో ఉండదు. టవర్ ఎక్కడ పడింది, విద్యుత్ లైన్ కింద ఎంత భూమి ప్రభావితమైంది, పంటలు/చెట్లు దెబ్బతిన్నాయా వంటి అంశాల ఆధారంగా పరిహారం ఉంటుంది. ఇలాంటి భారీ టవర్లు సాధారణంగా పవర్ ట్రాన్స్‌మిషన్ సంస్థలు నిర్మిస్తాయి. దేశవ్యాప్తంగా పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలు, రాష్ట్ర ట్రాన్స్‌మిషన్ యుటిలిటీస్, అలాగే కొన్ని ప్రైవేట్ ట్రాన్స్‌మిషన్ సర్వీస్ ప్రొవైడర్స్ ప్రాజెక్టులను అమలు చేస్తాయి. తెలంగాణలో రాష్ట్ర స్థాయిలో ౧+౻=ూచీూజూ ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్‌ను ప్లాన్ చేసి, నిర్మించి, నిర్వహిస్తుంది.

# హోమ్ లోన్లు తీసుకున్నవారికి శుభవార్త

హోమ్ లోన్లు తీసుకునేవారికి ఆర్బీఐ గుడ్ న్యూస్ తెలిపింది. వడ్డీ రేట్లకు సంబంధించి కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. దీనికి సంబంధించి ఆర్బీఐ డ్రాఫ్ట్ ఫ్రేమ్‌వర్క్‌ను విడుదల చేసింది. వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి ఫ్లోటింగ్ వడ్డీ రేట్లకు సంబంధించి కొత్త రూల్స్‌ను అమల్లోకి తెస్తున్నట్లు ప్రకటించింది. ఆర్బీఐ రెపో రేటు ఆధారంగా వడ్డీ రేట్లను తగ్గించినప్పుడు బ్యాంకులు దీనిని తమ కస్టమర్లకు బదిలీ చేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నాయి. కొన్నిసార్లు ఏడాది వరకు సమయం తీసుకుంటున్నాయి. కొన్ని బ్యాంకులు వడ్డీ రేట్లను మార్చడం లేదు. దీని వల్ల ఆర్బీఐ వడ్డీ రేట్లను తగ్గించినా ఖాతాదారులు ప్రయోజనం పొందలేకపోతున్నారు. దీనిని గుర్తించిన ఆర్బీఐ.. లోన్లు తీసుకునేవారికి ఊరట కలిగించే నిర్ణయం తీసుకుంది. ఫ్లోటింగ్ వడ్డీ రేట్లు అమలు చేయడానికి సంబంధించి కొత్త గైడ్ లైన్స్ జారీ చేసింది. హోమ్ లోన్లు తీసుకున్నవారికి ఆర్బీఐ శుభవార్త అందించింది. హోమ్ లోన్ల వడ్డీ రేట్లు ఫ్లోటింగ్ రేటు వడ్డీతో లింక్ అయి ఉంటాయి. ఆర్బీఐ వడ్డీ రేట్లను తగ్గించినప్పుడు బ్యాంకులు కూడా ఫ్లోటింగ్ రేటు వడ్డీ రేట్లను తగ్గించాల్సి ఉంటుంది. కానీ చాలా బ్యాంకులు సవరించేందుకు చాలా ఆలస్యం చేయడం వల్ల కస్టమర్లకు నష్టం జరుగుతుంది. ఈ సమస్యను గుర్తించిన ఆర్బీఐ.. రుణగ్రహీతలకు లాభం జరిగే కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. ఇక నుంచి ఆర్బీఐ నిర్ణయం తీసుకున్న 3 నెలలకే బ్యాంకులు తగ్గించాల్సి ఉంటుంది. ఈ మేరకు ఆర్బీఐ పరిమితులు విధించింది. వేగంగా రుణగ్రహీతలకు ప్రయోజనం చేకూర్చేందుకు ఈ నిర్ణయం తీసుకుంది.




ప్రస్తుతం డ్రాఫ్ట్ రూల్స్ విడుదల చేయగా.. దీనిపై బ్యాంకులతో పాటు వివిధ వర్గాల నుంచి ఆర్బీఐ అభిప్రాయాలు స్వీకరిస్తోంది. సెప్టెంబర్ 11లోపు అభిప్రాయాలు తెలపాలని సూచించింది. అనంతరం దీనిని అనుగుణంగా ఏమైనా మార్పులు చేసి 2027 ఏప్రిల్ నుంచి అమలు చేస్తారు. అయితే ఆర్బీఐ వడ్డీ రేట్లను పెంచినా కూడా ఇదే నిర్ణయం వర్తిస్తుంది. అయితే కేవలం ఫ్లోటింగ్ రేట్ రుణాలకు మాత్రమే ఈ నిబంధనలు వర్తిస్తాయి. పర్సనల్ లోన్లు, వెహికల్ లోన్లు వంటివి స్థిర వడ్డీ రేటును కూడి ఉంటాయి. దీంతో పర్సనల్ లోన్లు, ఇతర లోన్లపై ఈ నిర్ణయాల ప్రభావం ఉండవు. హోమ్ లోన్లు ఎక్కువగా ఫ్లోటింగ్ రేటుతో అనుసంధానించబడి ఉంటాయి. దీని వల్ల హోమ్ లోన్లు తీసుకున్నవారికి ఊరటగా చెప్పవచ్చు. కానీ ఈ ప్రయోజనాలు పొందాలంటే వచ్చే నెల వరకు వేచి చూడాల్సి ఉంటుంది.

# స్విగ్గీపై కస్టమర్ రివేంజ్

ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ సేవలపై వినియోగదారుల అసంతృప్తి మరోసారి తీవ్ర స్థాయికి చేరింది. గతంలో ఆర్డర్ చేసిన ఆహారం సుమారు రెండు గంటలు ఆలస్యంగా డెలివరీ కావడంతోపాటు కస్టమర్ కేర్ నుంచి సరైన స్పందన లభించకపోవడంతో ఆగ్రహానికి గురైన ఓ వినియోగదారుడు, ప్లాట్‌ఫామ్‌పై వినూత్న రీతిలో రివేంజ్ తీర్చుకున్న ఉదంతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సదరు కస్టమర్ తెలిపిన వివరాల ప్రకారం.. రూ.500 విలువైన మునుపటి ఆర్డర్ గంటల తరబడి ఆలస్యమైనప్పటికీ ఆర్డర్ రద్దుకు యాప్ యాజమాన్యం నిరాకరించింది. పైగా బాధ్యతనంతా వినియోగదారుడిపైనే నెడుతూ వంద శాతం క్యాన్సిలేషన్ ఛార్జీలు విధిస్తామని తెలిపింది. ఆటోమేటెడ్ చాట్‌బాట్‌లు, సరిగా స్పందించని కస్టమర్ సపోర్ట్ కారణంగా మానసిక క్షోభకు గురైన సదరు వ్యక్తి మరుసటి రోజు రూ.1,400 విలువైన క్యాష్ ఆన్ డెలివరీ ఆర్డర్‌ను ఉంచాడు. డెలివరీ ఏజెంట్ రాగానే దాన్ని నిరాకరించి రద్దు చేయడం ద్వారా తన నిరసన వ్యక్తం చేశాడు. ఈ ఘటన క్విక్ కామర్స్, ఫుడ్ టెక్ రంగంలో పడిపోతున్న సేవా ప్రమాణాలను,




కస్టమర్ కేర్ వ్యవస్థలలోని లోపాలను ఎత్తిచూపుతోంది. ఒకవైపు వినియోగదారులు సంస్థల బాధ్యతారాహిత్యాన్ని తీవ్రంగా ఖండిస్తుండగా, మరోవైపు ఈ తరహా ప్రతీకార చర్యల వల్ల స్థానిక రెస్టారెంట్లు, అల్పదాయక డెలివరీ భాగస్వాములే ఆర్థికంగా దెబ్బతింటారని రంగానికి చెందిన నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వినియోగదారుల హక్కులను కాపాడటంతో పాటు సంస్థల జవాబుదారీతనాన్ని నిర్దేశించే కఠిన నిబంధనలు తక్షణ అవసరమని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

# భారత్‌తో రెండో టెస్టు.. శ్రీలంక జట్టులోకి ఇద్దరు స్టార్ ప్లేయర్లు

కొలంబో వేదికగా ఆదివారం నుంచి ప్రారంభం కానున్న రెండో టెస్టుకు ముందు శ్రీలంక క్రికెట్ బోర్డు తమ జట్టులో కీలక మార్పులు చేసింది. స్టార్ బ్యాటర్లు కుశాల్ మెండిస్, పాథుమ్ నిస్సాంక గాయాల కారణంగా రెండో టెస్టుకూ దూరమయ్యారు. మరోవైపు తొలి టెస్టులో కాన్కషన్ (తలకు దెబ్బతగలడం)కు గురైన వికెట్ కీపర్ బ్యాటర్ దినేష్ చండీమల్ సైతం రెండో టెస్టుకు అందుబాటులో లేదు. దీంతో యువ బ్యాటర్ కామిల్ మిషార, ఆల్‌రౌండర్లు సహన్ అరచ్చిగెలను జట్టులో లంక సెలక్టర్లు చేర్చారు. ఇప్పటికే శ్రీలంక తరపున పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అరంగేట్రం చేసిన అరచ్చిగె.. కొలంబో టెస్టుతో సుదీర్ఘ ఫార్మాట్‌లో కూడా డెబ్యూ చేసే ఛాన్స్ ఉంది. 30 ఏళ్ల సహన్‌కు ఫస్ట్ క్రికెట్‌లో అద్భుతమైన రికార్డు ఉంది. అరచ్చిగె ఇప్పటివరకు 85 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లలో 4365 పరుగులతో పాటు 63 వికెట్లు పడగొట్టాడు. మరోవైపు 25 ఏళ్ల కామిల్ మిషార కూడా ఇప్పటివకే లంక తరపున వన్డే, టీ20ల్లో అరంగేట్రం చేశాడు. టాపార్డర్‌లో దూకుడుగా ఆడడం అతడి స్పెషాలిటీ. అతడు సైతం ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అత్యుత్తమ గణంకాలు సాధించాడు. ఇప్పటివరకు 49 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన మిషార..3521 పరుగులు చేశాడు. అతడి అత్యధిక వ్యక్తిగత స్కోర్ 187గా ఉంది. కాగా గాలే వేదికగా తొలి టెస్టులో శ్రీలంక 165 పరుగుల తేడాతో చిత్తు అయిన సంగతి తెలిసిందే. రెండో



టెస్టుకు శ్రీలంక జట్టు: లహిరు ఉదార, కామిల్ మిషార, పసిందు సూరియబండార, కమిందు మెండిస్ (వైస్ కెప్టెన్), ధనంజయ డి సిల్వా (కెప్టెన్), సహన్ అరచ్చిగె, సోనాల్ దినూష, నిరోషన్ డిక్వెల్లా, కేశర నువంత, ప్రభాత్ జయసూర్య, మిలన్ రత్నాయకే, లహిరు కుమార, అసిత్ ఫెర్నాండో, విశ్వ ఫెర్నాండో.

### హ్యారీ బ్రూక్ మెరుపులు.. ఇంగ్లండ్ 409 పరుగుల భారీ స్కోర్

లీడ్స్ వేదికగా పాకిస్తాన్‌తో జరుగుతున్న తొలి టెస్టులో ఇంగ్లండ్ పట్టు బిగించింది. తొలుత బౌలింగ్‌లో పాకిస్తాన్‌ను 171 పరుగులకే కట్టడి చేసిన ఇంగ్లిష్ జట్టు.. అనంతరం బ్యాటింగ్‌లోనూ అదరగొట్టింది. తమ తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 409 పరుగుల భారీ స్కోర్ సాధించి ఆలౌటైంది. దీంతో ఆతిథ్య జట్టుకు తొలి ఇన్నింగ్స్‌లో 238 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో కెప్టెన్ జోరూట్(66), హ్యారీ బ్రూక్(91), లారెన్స్(51), కాక్స్(73) హాఫ్ సెంచరీలతో కదంతొక్కారు. ముఖ్యంగా బ్రూక్ వన్డే శైలిలో బ్యాటింగ్ చేస్తూ పాక్ బౌలర్లను ఉతికారేశాడు. అతడి ఇన్నింగ్స్‌లో ఏకంగా 13 ఫోర్లు ఉండడం గమనార్హం. కాగా పాక్ బౌలర్లలో స్పిన్నర్ అలీ ఉస్మాన్ ఐదు వికెట్లతో సత్తాచాటాడు. అంతకుముందు పాక్ తమ మొదటి ఇన్నింగ్స్‌లో 171 పరుగులకే కుప్పకూలింది. ఇంగ్లండ్ పేసర్లు ఆలీ రాబిన్సన్




(5/51), జోష్ టంగ్ (5/46) పర్యాటక జట్టును దెబ్బ తీశారు. ఓపెనర్లు అబ్దుల్లా షఫీక్ (61), ఇమామ్-ఉల్-హక్ (42) ఆకట్టుకున్నప్పటికీ, మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. రెండో ఇన్నింగ్స్‌లో పాక్ బ్యాటర్లు తడబడుతున్నారు. మూడో రోజు లంచ్ సమయానికి పాక్ తమ రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్లు కోల్పోయి 59 పరుగులు చేసింది.

## స్పోర్ట్స్

### టెండూల్కర్ కీలక నిర్ణయం.. ఇకపై ఆ జట్టుకే ప్రాతినిధ్యం..!




దిగ్గజ క్రికెటర్ సచిన్ తనయుడిగా మనందరికీ సుపరిచితుడైన అర్జున్ టెండూల్కర్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. ఐపీఎల్‌లో అవకాశాలు రాక.. ఇటు టీమిండియాకు ఆడాలన్న కల కలగానే ఉండిపోగా.. దేశవాళీలో మాత్రం ఒకేజట్టుకు ఆడాలని భావిస్తున్నాడు. నాలుగేళ్ల క్రితం గోవాకు మారిన అర్జున్.. ఇప్పట్లో తనకు జట్టు మారే ఉద్దేశం లేదంటున్నాడు. కెరీర్ పరంగా ఒడిదొడుకులు ఎదుర్కొంటున్న అర్జున్ టెండూల్కర్ దేశవాళీ క్రికెట్‌పై దృష్టి సారించనున్నాడు. కొన్నాళ్లుగా గోవాకు ఆడుతున్న అతడు ఈమధ్య ఆ జట్టు ఒమన్ పర్యటనకు దూరమయ్యాడు. దాంతో, టెండూల్కర్ జట్టు మారుతున్నాడనే వార్తలు వచ్చాయి. అయితే.. తాను మాత్రం గోవాకే కట్టుబడి ఉన్నానని చెబుతున్నాడీ పేసర్. 2022-23 సీజన్‌కు ముందు ముంబైను వీడి గోవాకు మారిన అతడు.. మరికొన్ని సీజన్లు జట్టు మారే ఆలోచన చేయడం లేదు. ఇప్పటివరకూ అర్జున్... గోవా తరపున 50 వికెట్లు తీశాడు. ఐపీఎల్ 19వ సీజన్‌కు ముందు లక్నో సూపర్ జెయింట్స్ అర్జున్ టెండూల్కర్‌ను ట్రేడ్ పద్ధతిన తీసుకుంది. ఒక పాడ్‌కాస్ట్ షోలో మాట్లాడిన అర్జున్ బెంచ్ మీద ఉండడం ఇష్టం లేకనే ముంబైని వదిలేశానని చెప్పాడు. అయితే.. లక్నో జెర్సీతో కూడా అతడి రాత మారలేదు. లీగ్ దశలో చివరి మ్యాచ్‌కు మాత్రమే అర్జున్‌కు అవకాశం దక్కింది. ఫస్ట్‌క్లాస్ ఎంట్రీకి ముందు అర్జున్ మహారాష్ట్ర, గోవా తరపున 7 లిస్ట్ ఏ మ్యాచ్‌లు, 9 టీ20లు మాత్రమే ఆడాడు. రంజీ ట్రోఫీలో ఆడాలన్న తన కలను నిజం చేసుకున్నాడు. గోవా జట్టు తరపున రంజీ ట్రోఫీలో బరిలోకి దిగాడు. పొర్వోరిమ్ స్టేడియంలో రాజస్థాన్‌తో ఎలైట్ గ్రూప్ సీ మ్యాచ్‌లో బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా తొలి మ్యాచ్ ఆడాడు.

# చిత్ర పరిశ్రమలో విషాదం.. దిగ్గజ నటి 'షావుకారు జానకి' కన్నుమూత!



భారతీయ చలనచిత్ర పరిశ్రమ మరో గొప్ప దిగ్గజాన్ని కోల్పోయింది. నాలుగు తరాల ప్రేక్షకులను తన అద్భుతమైన అభినయంతో మంత్రముగ్ధులను చేసిన అలనాటి ప్రముఖ సీనియర్ నటి 'షావుకారు' జానకి (94) తుదిశ్వాస విడిచారు. వయోభారంతో పాటు శ్వాసకోశ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు కొద్ది రోజుల క్రితం చెన్నైలోని కావేరి ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఆమె పరిస్థితి విషమించడంతో శుక్రవారం మధ్యాహ్నం 1:59 గంటలకు కన్నుమూసినట్లు వైద్యులు వెల్లడించారు. ఆమె మరణవార్తతో తెలుగు, తమిళ, కన్నడ సినీ పరిశ్రమల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆంధ్రప్రదేశ్ లోని రాజమండ్రిలో డిసెంబర్ 12, 1931న జన్మించిన శంకరమంచి జానకి (అసలు పేరు) రంగస్థల నటిగా తన కళా జీవితాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత రేడియో నాటికల ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆమె, 1950లో ఎన్టీఆర్ సరసన విడుదలైన సరికొత్త సంచలన చిత్రం 'షావుకారు' ద్వారా వెండితెరకు పరిచయమయ్యారు. ఆ మొదటి చిత్రంతోనే ఆమె నటనకు ప్రేక్షకులు ఫిదా కావడంతో, ఆ సినిమా పేరే ఆమె ఇంటి పేరుగా మారిపోయింది. దాదాపు ఏడు దశాబ్దాలకు పైగా సాగిన ఆమె అసాధారణ సినీ ప్రయాణంలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో సుమారు 400లకు పైగా చిత్రాల్లో నటించి రికార్డు సృష్టించారు. కేవలం నాయికగానే కాకుండా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, ప్రతినాయక ఛాయలున్న పాత్రల్లోనూ వైవిధ్యం చాటుకుని తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. కళారంగానికి ఆమె అందించిన అమూల్యమైన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2022 సంవత్సరంలో దేశ అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన ప్రతిష్టాత్మక 'పద్మశ్రీ' అవార్డుతో ఆమెను ఘనంగా సత్కరించింది. ఆమె మృతి పట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ సోషల్ మీడియా వేదికగా నివాళులు అర్పిస్తున్నారు.

# మగబిడ్డ పుట్టాడు.. 'కేరింత' హీరోయిన్ పోస్ట్ వైరల్

తెలుగులో 'కేరింత' అనే సినిమాలో హీరోయిన్‌గా చేసిన సుకృతి తల్లయింది. మగబిడ్డకు జన్మనిచ్చిన విషయాన్ని సోషల్ మీడియాలో పంచుకుంది. ఈ మేరకు ఓ ఫొటోని కూడా పోస్ట్ చేసింది. ఈ క్రమంలోనే పలువురు నెటిజన్లు ఈమెకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఢిల్లీకి చెందిన సుకృతి అంబటి.. చదువుకుంటున్న టైంలో డ్యాన్స్, యాక్టింగ్‌లోనూ ఆసక్తి చూపించేది. అలా దిల్ రాజు నిర్మించిన 'కేరింత'లో భావన పాత్ర కోసం ఎంపికైంది. ఈ మూవీ హిట్ అయినా సరే అవకాశాలు రాలేదో ఆసక్తి లేదో తెలియదు గానీ మరో మూవీ చేయలేదు. యాక్టింగ్ కెరీర్ పక్కనబెట్టేసింది. ఇక నాలుగేళ్ల క్రితం అక్షయ్ సింగ్ అనే వ్యక్తిని పెళ్లి చేసుకుంది. గత కొన్నాళ్లుగా ఫ్యామిలీ లైఫ్ ఎంజాయ్ చేస్తూ వచ్చిన సుకృతి.. ఈ ఏడాది ఏప్రిల్‌లో తను ప్రెగ్నెన్సీతో ఉన్న సంగతి బయటపెట్టింది. ఇప్పుడు తనకు మగబిడ్డ పుట్టాడని చెప్పుకొచ్చింది.



## బాలీవుడ్ ఎంట్రీపై భాగ్యశ్రీ బోర్సేకు షాక్.. ఆ వార్తల్లో నిజం లేదంటూ క్లారిటీ!

టాలీవుడ్‌లో తన అందం, నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేకు సంబంధించిన ఓ బాలీవుడ్ వార్త తాజాగా ఆసక్తికరంగా మారింది. బాలీవుడ్ స్టార్ హీరో ఆదిత్య రాయ్ కపూర్, దర్శకుడు మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ యాక్షన్ లవ్‌స్టోరీలో భాగ్యశ్రీ హీరోయిన్‌గా ఎంపికైందంటూ గత కొద్దిరోజులుగా జోరుగా ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తలపై తాజాగా బాలీవుడ్ నిర్మాణ సంస్థ టీ-సిరీస్ స్పందించింది. ఈ ప్రచారాన్ని టీ-సిరీస్ ప్రతినిధులు అధికారికంగా ఖండించారు. ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోందన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. సినిమాలో హీరోయిన్‌గా ఎవరు నటించబోతున్నారనే విషయాన్ని త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తామని తెలిపారు. ఆదిత్య రాయ్ కపూర్, మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్‌పై ప్రస్తుతం భారీ అంచనాలు ఉన్నాయి. ప్రేమ, యాక్షన్, ఎమోషన్స్ మేళవింపుతో ఈ చిత్రాన్ని రూపొందించనున్నట్లు దర్శకుడు మిలాప్ జవేరీ గతంలో వెల్లడించారు. ప్రేమకథలను తెరకెక్కించడంలో తనదైన శైలిని చూపించిన మిలాప్ జవేరీ.. 'మర్జావాన్', 'ఏక్ దివానే కీ దివానియత్' వంటి సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. ఈసారి ఆదిత్య రాయ్ కపూర్‌తో మరింత ఇంటెన్స్ లవ్‌స్టోరీని తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. భాగ్యశ్రీ బోర్సేకు బాలీవుడ్ కొత్తేమీ కాదు. 'యారియాన్ 2', 'చందు ఛాంపియన్' వంటి చిత్రాల్లో చిన్న పాత్రల్లో కనిపించిన ఆమె.. హీరోయిన్‌గా మాత్రం ఇప్పటివరకు పెద్ద ప్రాజెక్ట్‌లో అవకాశం దక్కించుకోలేదు. ఆదిత్య రాయ్ కపూర్ సినిమా ద్వారా బాలీవుడ్‌లో హీరోయిన్‌గా గ్రాండ్ ఎంట్రీ ఇస్తుందంటూ వచ్చిన వార్తలు కూడా ఇప్పుడు అవాస్తవంగా తేలాయి. భాగ్యశ్రీ బోర్సే రవితేజ నటించిన 'మిస్టర్ బచ్చన్' సినిమాతో టాలీవుడ్‌లోకి హీరోయిన్‌గా అడుగుపెట్టింది.






# బాక్సాఫీస్ వద్ద 'డీసీ' జోరు.. రూ.100 కోట్ల క్లబ్‌లోకి లోకేష్ కనగరాజ్ సినిమా!

టాలెంటెడ్ డైరెక్టర్ అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో, ప్రముఖ దర్శకుడు లోకేష్ కనగరాజ్ ప్రధాన పాత్రలో నటించిన 'డీసీ' (ఊజ) సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మించిన ఈ రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం, విడుదలైన మొదటి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను సొంతం చేసుకుంటూ దూసుకెళ్తోంది. విడుదలైన కొద్ది రోజుల్లోనే భారీ వసూళ్లతో ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న ఈ చిత్రం తాజాగా రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరింది. దీంతో దర్శకుడిగా సత్తచాటిన లోకీ నటుడిగా కూడా తన సత్తా ఏంటో నిరూపించుకున్నాడు. శరత్ చంద్ర చటోపాధ్యాయ క్లాసిక్ నవల 'దేవదాస్' స్ఫూర్తితో, అరుణ్ మాథేశ్వరన్ తనదైన మాస్ అండ్ రా యాక్షన్ శైలిలో తెరకెక్కించిన ఈ చిత్రం టాలీవుడ్ మరియు కోలీవుడ్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో దేవదాస్ పాత్రలో లోకేష్ కనగరాజ్ తన తొలి నటనతోనే విమర్శకుల ప్రశంసలు అందుకోగా, చంద్ర పాత్రలో వామికా గబ్బి మరియు మరో ప్రధాన పాత్రలో సంజనా కృష్ణమూర్తి నటన సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ అందించిన ఉత్కంఠభరితమైన నేపథ్య సంగీతం, ముకేష్ జి సినిమాటోగ్రఫీ, ప్రసన్న జి.కె ఎడిటింగ్ ఈ సినిమా స్థాయిని విపరీతంగా పెంచేశాయి.

Edited Printed Published & Owned by U. SHEKHAR. And Printed at Mani Raghava Printers, #A-20, Vambay Colony, Hyderabad, Rajendranagar, Rangareddy, Telangana.
Published at Manikanta Publications, H.No. 3-67/3/66, Netaji Nagar, Nallagandla, Serilingampally, Rangareddy (Dist), Telangana, EDITOR U.SHEKHAR, RNI. NO. TEL/2018/77112